LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.jaminryot.com

# జమీన్ రైతు

సంపుటి:74 సంచిక:38 19.9.2003 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00


**డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు**

- ప్రతి రోజు 4గం॥ నుండి 8గం॥ వరకు నోరూరించే పిజాలు, బర్గర్స్, కట్లెట్లు ఇంకా రకరకాల స్నాక్స్, ఐస్‌క్రీములపై 30% స్పెషల్ డిస్కౌంట్.
- వెజిటేరియన్ మీల్స్ Rs.45/- (మధ్యాహ్నం మాత్రమే)
- శుభకార్యాలకు, కాన్ఫరెన్స్‌లకు ఆధునిక వసతులతో బేంక్వెట్ హాల్స్
- ప్రతి రోజు స్పెషల్ బఫే లంచ్ రూ. 160/-లకే

మరెన్నో వసతులతో మీకు స్వాగతం పలికే
మీ డి.ఆర్. ఉత్తమ ★ ★ ★ హోటల్

D.R. UTTHAMA ★★★ HOTEL

23/976, Dhandayudha Puram, Nellore-3, Phones : 2317777 - 10 Lines



గాంభీర్యం చెదరకుండా దేదీప్యమాన సొగసుతో పునరుజ్జీవనం పొందిన టౌన్‌హాలు.

# ఎంత అందమొచ్చిందో...

మానవుడికి దైవ ప్రసాదితమైన ఉత్కృష్ట లక్షణాలలో దానగుణం ఒకటి. మరే జీవరాశిలోనూ లేని గుణం అది. దానం స్వార్థాన్ని దరిచేరనివ్వదు; త్యాగాన్ని అక్కున చేర్చుకొంటుంది. ప్రత్యుపకారం ఆశించే, కీర్తిని కోరే చేసే

**నెల్లూరు టౌన్‌హాలు మళ్లీ పుట్టింది!**

దానాలు పెద్దగా గుర్తింపుకు నోచుకోవు. స్వార్థ రహితంగా చేసే దానాల వెంట నీడవలె కీర్తి అంటి పెట్టుకొని వుంటుంది.

నెల్లూరు టౌన్‌హాల్ పునర్నిర్మాణానికి జెమ్‌రెడ్డి పూనిన, చూపిన దాతృత్వం అక్షరాలా ఈ కోవకు చెందినదేననడం నిజం. మూరేళ్లు నిండబోతుండిన పుర మందిరానికి నవయవ్వనం సమకూర్చారాయన. టౌన్ హాలుతో నెల్లూరుకు, నెల్లూరీయులకు గల అనుబంధం అంతింత కాదు. అది ఇటుక రాతి గోడలు, మట్టి పెంకుల భవనం కాదు. నెల్లూరు జిల్లా చరిత్ర, సంస్కృతి సాహిత్యం, కళాభినేశం, రాజకీయ ఆవేశాలు, ఉద్యమాలు వంటి వాటన్నిటితో మమేకమైన ఒక పుణ్యస్థలం. పదేళ్ల క్రితం వరకు - నెల్లూరులో ఏ కార్యక్రమం జరిగినా టౌన్‌హాలే వేదిక. నెల్లూరుకు ఏ నాయకుడు వచ్చినా టౌన్‌హాల్‌లోనే సభ. మహాత్మాగాంధీ నుంచి జయప్రకాశ్ నారాయణ్ వరకు ఎందరెందరు మహానేతలు, మహానుభావులు ఆ వేదికపై నుంచి నెల్లూరీయులను జాగృతం చేసి వెళ్లారో లెక్కలేదు. ఎన్ని నాటకాలు, ఎన్ని నాటికలు, ఎన్నెన్ని కళా ప్రదర్శనలు, ఎంతెంత గొప్ప సాంస్కృతిక కార్యక్రమాలు అక్కడ ప్రదర్శితమయ్యాయో ఊహకందదు. అక్కడ ఏ గోడకు చెవి ఆనిం

తరువ 11వపేజీలో

# కృష్ణుడి స్టాంపులతో శిశుపాలుడి వధ

తప్పుచేయడం మానవ సహజం. కాని ఆ తప్పుకు ప్రాయశ్చితం చేసుకుంటే మనిషి - మనిషిగా మిగులుతాడు; తప్పు సమర్థించుకొంటే పశు సమానుడన్పించుకొంటాడు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ రెండవ కోవలోనే ప్రయాణిస్తున్నాడనడం - కటువుగా కన్పించినా, కఠోర సత్యం.

నకిలీ స్టాంపుల పాపం చంద్రబాబుకి యమపాశంగా పరిణమిస్తూంది. ఆ ఉచ్చు తప్పించుకోవడానికి ఆయన గిలగిల తన్నుకొనే కొద్దీ - అది మరింత గట్టిగా మెడకు చుట్టుకొని పోతూంది. ఈ స్టాంపులు చంద్రబాబు అమ్మలేదు; ఆ డబ్బు ఆయనకు ముట్టలేదు. కనీసం పార్టీ నిధి క్రింద కూడా జమ పడలేదు. ఆ కోణం నుంచి చూస్తే ఈ స్కాంను చూసి ఆయన భయపడవలసిన పనే లేదు; ఆందోళన చెందనవసరం లేదు. కాని ఆయన గత రెండు వారాల నుంచి ఊపిరాడక ఉక్కిరి బిక్కిరౌతున్నాడు. అంత పెద్ద కరెంట్ ఉద్యమాన్నే ఉఫ్‌మని ఊదేసిన శక్తిమంతుడు - అఫ్టరాల్ కృష్ణా

**తప్పులు కప్పిపెట్టను చంద్రబాబు యత్నాలన్నీ జనఛీత్కారాలకు దారి తీస్తున్నాయి!**

యాదవ్ అరెస్టుతో గిలగిల తన్నుకొంటున్నాడు. అందుకు కారణం - తన తప్పులే!

1999లో ఈ స్కాం బయటకు వచ్చినప్పుడే ఇందులో తన పార్టీ వారి

తరువ 7వపేజీలో

**ఆంధ్ర సోషల్ & కల్చరల్ అసోసియేషన్ (ఆంధ్రాక్లబ్) చెన్నై**




డా॥ సి.మధుసూధన్‌రెడ్డి



కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి

2003 - 2005 సం॥లకు అసోసియేషన్ ఎన్నికలలో ప్రెసిడెంట్‌గా పోటీ చేస్తున్న మా మామ **డా॥ మధుసూధన్‌రెడ్డి** గారిని, సెక్రటరీగా పోటీ చేస్తున్న **యం. ఆదిశేషయ్య** గారిని మరియు కల్చరల్ సెక్రటరీగా పోటీ చేస్తున్న మా అన్న ప్రముఖ చలన చిత్ర దర్శక, నిర్మాత **శ్రీ కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి** గారిని, వారి ప్యానల్ సభ్యులను మీ అమూల్యమైన ఓట్లు వేసి అఖండ విజయం చేకూర్చమని మనవి.

ఎన్నికల తేది: 28-09-2003 (ఆదివారం)



**షందిళ్లపల్లి హేమంత్‌రెడ్డి**
యువజన కాంగ్రెస్ నాయకుడు,
బాలాజీనగర్, నెల్లూరు

**బంగారు ఆభరణములు కొనదలిచారా?**
**అయితే మీరు కొనే బంగారం నాణ్యమైనదేనా...!**

**BIS హాల్ మార్క్ కలిగిన ఆభరణములను మాత్రమే కొనుగోలుచేయండి.**

- 1986 BIS ACT ద్వారా హాల్ మార్కింగ్ కలిగిన బంగారు ఆభరణములను భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ (భారత ప్రమాణాల) సంస్థ నిర్వహిస్తుంది.
- BIS హాల్ మార్కింగ్ కలిగిన బంగారు ఆభరణములు స్వచ్ఛతకు హామీ మరియు వినియోగ దారులను కల్తీ బంగారం నుండి కాపాడుతుంది.
- BIS హాల్ మార్క్ అంటే ఏమిటి?
బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ BIS చే అనుమతి పొందిన హాల్ మార్కింగ్ కేంద్రంలో బంగారు ఆభరణములను పరీక్ష చేసి, జాతీయ / అంతర్జాతీయ నాణ్యతను, స్వచ్ఛతను తెలియచేస్తుంది.
- BIS ముద్ర కలిగిన ఆభరణములను ఎక్కడ అమ్మదలచిన కూడా బంగారం పూర్తి విలువను పొందుటకు వీలౌతుంది.

**హాల్ మార్క్ ఆభరణములను గుర్తించడం ఎలా?**

1. BIS యొక్క చిహ్నం
2. స్వచ్ఛతను తెలిపే గుర్తు 916 (For 22 Ct. Gold)
3. విక్రయదారుని చిహ్నం
4. గుర్తింపు పొందిన సంవత్సరం
5. పరీక్షించిన సంస్థ ముద్ర

మీరు చెల్లించే విలువకు సరితూగే నాణ్యమైన బంగారు ఆభరణములు పొందండి.

నెల్లూరు పట్టణములో మొట్టమొదటి BIS LICENCE పొందిన షోరూం

**గోల్డ్ ప్యాలెస్**
BIS 916 హాల్‌మార్క్ షాపు

జైన్ దేవాలయం ఎదురుగా, మండపాలవీధి, నెల్లూరు. ఫోన్స్ : 2331133, 2333863, Fax : 2327611

BIS LICENCE NO.: CM/L-6381674 FOR HALL MARKING OF GOLD JEWELLERY

# కాంగ్రెస్ జన జాగరణతో కార్యకర్తలకు జీవన్‌టోన్

నెల్లూరులో శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జనజాగరణ ర్యాలీ - బహిరంగసభ విజయవంతం అయ్యాయి. ఇటీవలి కాలంలో జిల్లా కాంగ్రెస్ పార్టీలోనూ, కార్యకర్తలలోనూ ఇంత సమరోత్సాహం కన్పడడం ఇదే ప్రథమం. ఆరేళ్ల క్రితం జరిగిన కాంగ్రెస్ స్వర్ణోత్సవాలను జ్ఞప్తికి తెచ్చింది ర్యాలీ! సభ తలపెట్టింది కేవలం రెండు రోజుల ముందు; ఏర్పాట్లకు వ్యవధి లేదు; పల్లెల్లో వుండే కార్యకర్తలకు కాకిలో సైతం కబురు పంపే అవకాశం దొరకలేదు. అయినా కార్యకర్తలు కదం తొక్కారు. జనజాగరణ కార్యక్రమం పెద్దగా కష్టపడ కుండానే జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి జీవన్‌టోన్‌లాగా పనిచేసింది. తాను పి.సి.సి అధ్యక్షుడు అయిన తర్వాత స్వల్ప వ్యవధిలో ఇంత పెద్ద ర్యాలీ - బహిరంగ సభ జరగడం ఇదే ప్రథమమని పిసిసి నేత శ్రీనివాస్ కూడా మెచ్చుకున్నారు. ఇందిరా భవన్ నుంచి ర్యాలీ ప్రారంభమైంది; నేదురుమల్లి జనార్ధనరెడ్డి, శ్రీనివాస్ ఇత్యాదులు ర్యాలీ అగ్రభాగాన వాహనాన్ని అలంకరించారు. డిసిసి అధ్యక్షుడు సి.వి.శేషారెడ్డి అసలు సిసలు కార్యకర్త వలె జెండా భుజాన పెట్టుకొని, టోపీ ధరించి వెరైటీగా కన్పించారు. రాజ్యలక్ష్మమ్మ, రామనారాయణరెడ్డి జనం ముందు నడిచారు. ఏనుగు

**ఈ అనూహిత జన స్పందన ఏ మార్పుకు సూచన?**

సుందరరామిరెడ్డి విగ్రహం వద్ద నాలుగు రోడ్ల కూడలిలో బహిరంగ సభ జరిగింది. - ఆ ప్రాంతమంతా జనంతో నిండి పోయింది. జనార్ధనరెడ్డి తన ప్రసంగాన్ని హితోక్తులు, ఛలోక్తులు, విమర్శల చురకత్తులతో జనరంజకంగా కొనసాగించారు. ఆయన మాట్లాడింది కేవలం పది నిమిషాలే అయినా పదేళ్ల చంద్రబాబు పాలనలోని పాపాలను, వాజ్‌పాయ్ అయోధ్య అక్రమాలను ఎండగట్టారు. అధికారంలో ఉన్న తెలుగుదేశం నేతలు కాంగ్రెస్ పార్టీ నేతలపై అవినీతి ఆరోపణ చేయడం సిగ్గుచేటన్నారు. దమ్ములుంటే కాంగ్రెస్ నాయకులపై విచారణ జరిపి జైల్లో తోయాలని, లేదంటే తామే జైలుకు వెళ్లాలని సవాల్ చేశారు. విమర్శలను సహృదయంతో స్వీకరించలేని అవినీతి పరులంటూ తెలుగుదేశం నాయకులపై ధ్వజమెత్తారు. పిసిసి నేత శ్రీనివాస్ కూడా చక్కగా మాట్లాడాడు. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నకిలీ దాదాలకు, మాఫియా గ్యాంగులకు ఏవిధంగా అప్పగించారన్న విషయాన్ని ఒక్కొక్కటిగా ఏకరవు పెట్టారు. జిల్లా నలుమూలల నుంచి కాంగ్రెస్ నేతలందరూ ఈ సభలో పాల్గొన్నారు. మొత్తం మీద నెల్లూరు జన జాగరణ సభ జిల్లా కాంగ్రెస్ పార్టీకి మరో ఊపునిచ్చింది. నాయకులకు స్ఫూర్తి దాయకమైంది. కార్యకర్తలలో ఆత్మ విశ్వాసాన్ని నింపింది. తెలుగుదేశం ప్రచార ఆర్భాట ప్రవాహానికి అడ్డుకట్ట వేసింది. జనజాగరణ ర్యాలీని అంతా తానై నిర్వహించిన నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి కృషి చాలా సంతృప్తి కరంగా ఫలించింది.



కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో జరిగిన జనజాగరణ కార్యక్రమం తొలివిడత ముగింపు సందర్భంగా నెల్లూరులో నిర్వహించిన బహిరంగ సభ వేదికపై పనబాక లక్ష్మి, ఎమ్మెల్యేలు రాజ్యలక్ష్మమ్మ, కన్నా లక్ష్మీనారాయణ, వివేకా, మాజీ సిఎం జనార్ధనరెడ్డి, పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్, ఎమ్మెల్యే రామనారాయణరెడ్డి తదితరులు




**కాకతీయ క్విక్ మ్యారేజెస్**

3 రాష్ట్రాలలో 18 బ్రాంచీలతో
24 సం॥ల సుదీర్ఘానుభవంతో

ఫ్లాట్ నెం.3, గ్రీన్‌మెడోస్ అపార్ట్‌మెంట్, దర్గామిట్ట
(మాగుంట సుబ్బరామిరెడ్డి ఇంటి ఎదురుగా),
నెల్లూరు ఫోన్: 2314031, 2313833,
సెల్: 98481-97222


# దొంగ తీర్మానాలతో నిలువు దోపిడీకి దిగిన నెల్లూరు పురపాలకులు!

అవినీతి, అక్రమార్జన, అవకతవక పాలనలకు పర్మనెంట్ అడ్రసు-మన నెల్లూరు మునిసిపాలిటీ అన్నది జగమెరిగిన సత్యం. ఆవగింజ దొంగిలించే సందు దొరికితే, గుమ్మడి కాయను ఎత్తుకెళ్లడానికి కాచుకొని వుంటారు కౌన్సిలర్లెప్పుడూ! ఈ దుర్బుద్ధి తోనే టౌన్‌ను పాకివాడగా మార్చారు. గత నాలుగేళ్లుగా మునిసిపాలిటీలో జరిగిన అక్రమాలు, దోపిడీలు, స్వాహాలు, ఎవరైనా ఓపిక వుండి వెతికి, వెలికి తీస్తే ఒక పిహెచ్‌డి గ్రంథం తయారు చేయవచ్చు.

ఈ దుర్మార్గపు పోకడలకు పరాకాష్ట - ఇప్పుడు కొత్తగా వెలుగులోకి వచ్చిన మూడు స్వాహా కథలు. మొదటిది - స్పిన్నింగ్ మిల్ వ్యవహారం. మిల్లు పడగొట్టి, ప్లాట్లక్రింద స్థలం అమ్ముకొంటున్న సంగతి తెలిసిందే! వీరు స్థలం అమ్ముకోవాలంటే ప్లాన్ అప్రూవల్ కావాలి. అందుకు 10శాతం రిజర్వుడు స్థలం, 34శాతం రోడ్ల స్థలం మునిసిపాలిటీకి రిజిష్టరు చేసి; తారురోడ్లు, వీధి దీపాలు, డ్రైయిన్ కాలువలు, నీళ్ల పైపులు అమర్చాలి. అవన్నీ జరిగితే తప్ప కౌన్సిల్ తుది ఆమోద ముద్ర వేయకూడదు. కాని, ఛైర్మన్‌గారు చాలా తెలివిగా రిజర్వుడు సైట్ రిజిస్ట్రేషన్ చేయించడానికి ఆ స్థలం యజమానులు సిద్ధపడ్డారని కౌన్సిల్ సమావేశం అజెండాలో ప్రతిపాదించారు. స్థలం రిజిస్ట్రేషన్ పేరుతో మాయ చేసి, తీర్మానం పాస్ చేస్తే - రోడ్లు, లైట్లు, డ్రయిన్లు లేకుండానే స్థలం అమ్ముకోవడానికి రాజముద్రిక పడి పోతుందన్నమాట. వాటన్నిటికీ 2కోట్ల రూపాయలవరకు ఖర్చు అవుతుందని అంచనా. అంతలాభం వారికి ఇస్తే -ఎంతో కొంత గిట్టుబాటు చేస్తారు కదా. ఇది గ్రహించిన కాంగ్రెస్ కౌన్సిలర్లు, స్థలం యజమానుల నుంచి మునిసిపాలిటీకి 40లక్షల వరకు పాత బాకీలున్నాయి కాబట్టి, వాటిని కట్టే వరకు అనుమతి ఇవ్వకూడదని కోరి, ఆ అంశం వాయిదా వేయమన్నారట. అప్పుడు ఛైర్మన్ సీటులో వైస్ ఛైర్మన్ సందాని బాషా వుండినాడు. కౌన్సిలర్లు కోరిన ప్రకారం వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించాడు.

కాని ప్రక్కరోజు ఛైర్మన్ ఆఫీసు గదిలో కూర్చుని ప్లాన్ ఫైనల్ అప్రూవల్ తీర్మానం ఆమోదించినట్లు మినిట్స్ బుక్‌లో వ్రాసేశారట. అంటే కౌన్సిల్‌ను మోసగించి మరీ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభం చేకూర్చారన్నమాట!

రెండవది బిజెపి కార్యాలయానికి మునిసిపల్ స్థలం ఉచితంగా ఇవ్వడం. జిల్లా బిజెపి ఆఫీసు కట్టడానికి స్థలం ఇవ్వమని ఒక కౌన్సిలర్ చేత వినతి పత్రం ఇప్పించారు. రమేష్ రెడ్డి నగర్‌లో వాటర్ ట్యాంకు ప్రక్క స్థలం కోరారంటూ! అయితే అది వివాదాస్పద ప్రాంతం కాబట్టి ఇవ్వడం కుదరదని కౌన్సిల్ సమావేశంలో తేల్చారు. ఈ సమావేశానికి వైస్ ఛైర్మన్ సందానియే అధ్యక్షత. ప్రక్కరోజు - ఆ స్థలం బదులు బైపాస్‌రోడ్డు దగ్గర పార్కు స్థలం ప్రత్యామ్నాయంగా చూపిస్తున్నట్లు మినిట్స్‌లో వ్రాసేశారు. దాదాపు 50 లక్షల విలువైన

> ☆ స్పిన్నింగ్ మిల్ స్థల యజమానులకు రెండు కోట్ల మేర లాభం
> ☆ బిజెపి ఆఫీసుకు అర కోటి స్థలం
> ☆ సుజాతమ్మ కాలనీ రోడ్డు అమ్మకం

స్థలం అది. నెల్లూరులో ఏ రాజకీయ పార్టీకి మునిసిపల్ స్థలం ఎప్పుడూ ఇవ్వలేదు. బిజెపికి మాత్రం అంత మేలు చేయడం ఎందుకో ఛైర్మన్ గారికే ఎరుక! అది కూడా కౌన్సిల్‌ను మోసగించి!

మూడవది - సుజాతమ్మ కాలనీలో రోడ్డు స్థలం; ఇద్దరు ఇంటి యజమానులు కాలనీలోని ఒక రోడ్డును ఆక్రమించి, అది తమ ఆక్రమణలో వుంది కాబట్టి తమకే అమ్మాలని కోరారు. ఇది అన్యాయమని కాంగ్రెస్ కౌన్సిలర్లు కోరడం, తదుపరి చర్చిద్దామని వాయిదా వేయడం షరా మామూలుగా జరిగిపోయింది. కాని ప్రక్కరోజు మినిట్స్‌లో మాత్రం ఆ రోడ్డును వారికి అమ్మేయడానికి కౌన్సిల్ ఆమోదించిందని మినిట్స్ వ్రాశారు. పాతిక లక్షలు విలువ చేసే వంద అంకణాల విస్తీర్ణం కలిగినదీ రోడ్డు.


ఏమిటీ దుర్మార్గపు పోకడ? కౌన్సిలర్లకు చెప్పకుండా కౌన్సిల్ తీర్మానాలు వ్రాసే తప్పుడు పనులు ఎప్పుడైనా విన్నామా? మునిసిపల్ పాలకులు ఇంతగా బరితెగించి దోపిడీకి పాల్పడుతుంటే అడిగేవారు, ఆపేవారే లేరా?







**శుభాకాంక్షలు**



శ్రీ పెనుబోలు దయాకర్‌రెడ్డి
వాకాడు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్

- 1981 నుంచి 1995 వరకు నెల్లూరు పల్లి - కొత్తపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా, 1987 నుంచి ఇప్పటి వరకు సింగిల్ విండో ప్రెసిడెంటుగా ఏకకాలంలో రెండు పదవులకు వన్నె తెచ్చారు.
- 1981 నుంచి 1986 మధ్యలో కోట సమితికి నల్లపురెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు అధ్యక్షులుగా వున్నపుడు వర్క్ కమిటీ ప్రెసిడెంటుగా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు.
- 1983 నుంచి 2000 వరకు 17 సం॥లు సుదీర్ఘ కాలం నెల్లూరు జిల్లా తెలుగురైతు విభాగం అధ్యక్షునిగా రైతులతో సన్నిహిత సంబంధాలు కలిగివున్నారు.
- 1987 నుంచి 1990 వరకు ఎన్‌డిసిఎంఎస్ వైస్ ప్రెసిడెంటుగా వున్నారు.
- వాకాడు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా సెప్టెంబర్ 21వతేది కోట గ్రామంలో పదవీ స్వీకారోత్సవం చేయుచున్న శుభసందర్భంలో మా హృదయ పూర్వక శుభాకాంక్షలు.

**చిట్టమూరు సుధాకర్‌రెడ్డి**
సర్వేపల్లి

**పి. చంద్రశేఖరరెడ్డి**
కృష్ణచైతన్య డిగ్రీ కళాశాల, నెల్లూరు

# తప్పిన వాణిజ్య ఉచ్చు!

భారత్ వంటి బడుగు దేశాల ఆర్థిక వ్యవస్థను డబ్ల్యుటిఓ వాణిజ్య ఒప్పందం పేరిట ఉచ్చు బిగించడానికి అగ్రరాజ్యాలు పన్నిన కుయుక్తి విఫలమైంది. మెక్సికో దేశంలోని మారుమూల నగరం కాంకున్‌లో గతవారం జరిగిన 146 సభ్యదేశాల వాణిజ్య మంత్రుల స్థాయి సమావేశం ఎటువంటి తీర్మానాలూ చేయలేకపోయింది. డబ్ల్యుటిఓ - విశ్వ వాణిజ్య ఒడంబడిక - ఆచరణ కోసం గత ఆరేడేళ్లుగా చర్చలు, సంప్రదింపులు జరుగుతున్న సంగతి తెలిసిందే! విశ్వాన్ని ఒక కుగ్రామంగా మార్చి; ఏ దేశమైనా తన ఉత్పత్తులను, సేవలను స్వేచ్ఛగా తనకు నచ్చిన చోట్ల విక్రయించుకోవడం కోసం తలపెట్టిన బృహత్ ప్రయత్నం - డబ్ల్యుటిఓ. ఎగుమతులు, దిగుమతుల విషయంలో ఒక్కొక్క దేశం ఒక్కొక్క విధానం అవలంబిస్తున్నందు వల్ల అంతర్జాతీయ వాణిజ్యం ఆశించినంత మేర వృద్ధి చెందడం లేదని; ఆంక్షలు, కస్టమ్స్ డ్యూటీలు, ఉత్పత్తిలో నాణ్యతా ప్రమాణాలు వంటివి ప్రపంచమంతటా ఒకే తీరులో వుంటే - ఎక్కడి వస్తువునైనా, ఎక్కడైనా విక్రయించుకొనే వీలు కల్గుతుందని ఈ ప్రయత్నం మొదలు పెట్టారు. ఇప్పటికే మందులు, రసా... యనాలు తది... తరాలలో; మేధో... సంపత్తి హక్కుల విషయంలో డబ్ల్యుటిఓ నిబంధనలు అమలులోకి వచ్చేశాయి. వ్యవసాయం, మానవ వనరుల వంటి కీలక అంశాలపై చర్చలు జరుగుతున్నాయి.

జమీన్‌రైతు

అయితే ఈ ఒప్పందాన్ని సైతం తమ దోపిడీ తత్వం కొనసాగింపుకు సురక్షిత మార్గంగా మలుచుకోవాలని అమెరికా, ఐరోపా అగ్రరాజ్యాలు కుట్ర పన్నడంతో సంక్షోభం ఏర్పడి, చర్చలు స్తంభిస్తున్నాయి. వ్యవసాయం విషయమై చూసినా - రైతులకు ఇచ్చే సబ్సిడీలు తగ్గించాలన్నది ఈ ఒప్పందం నిబంధన. ప్రభుత్వాలు తమ రైతులకు సబ్సిడీలు ఇస్తే వారి ఉత్పత్తి ఖర్చు తక్కువ కాబట్టి తతిమా దేశాలకంటే తక్కువ ధరలకు అమ్ముతారని; అది అంతర్జాతీయ వాణిజ్య న్యాయానికి విరుద్ధం కాబట్టి సబ్సిడీలు ఎత్తివేయాలన్నది ఈ నిబంధన ఉద్దేశం. వ్యవసాయ సబ్సిడీలలో అగ్రరాజ్యాలే ముందుంటాయి. అయితే వారిచ్చేవి పరోక్ష సబ్సిడీలు. కొత్త వంగడాల రూపకల్పన, ఆధునిక టెక్నాలజీల అన్వేషణలను ప్రభుత్వాలే చేసి, రైతులకు ఉచితంగా అందిస్తాయి. తెగుళ్ల వంటి వాటిని ఉపగ్రహాల ద్వారా గమనించి; విమానాలలో నుంచి మందులు చల్లిస్తాయి. రైతు ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజిలు నిర్మించి ఇస్తాయి. మార్కెట్‌లో రేట్లు పడిపోయినప్పుడు ప్రభుత్వమే కొని, సముద్రంలో పారవేస్తుంది. ఇటువంటి సబ్సిడీలకు అగ్రరాజ్యాలు ఏటా దాదాపు 350 బిలియన్ డాలర్లు - అంటే రమారమి 17లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నాయి. అదే మన దేశం సంగతి చూస్తే - మనవన్నీ ప్రత్యక్ష సబ్సిడీలు. ఎరువులు, విత్తనాలు తక్కువ ధరకు సరఫరా చేయడం; మద్దతు ధర చెల్లించి లెవీ ద్వారా ఉత్పత్తులు కొనడం - స్థూలంగా ఇవే మన సబ్సిడీలు. ఇటు వ్యవసాయ, అటు ఆహార సబ్సిడీలు కలిపి మనం 17వేల కోట్ల రూపాయలు కూడా వెచ్చించడం లేదు. మనవి నేరుగా ప్రభుత్వ లెక్కల్లో సబ్సిడీలుగా కన్పిస్తాయి; వారివి - టెక్నాలజీ అప్‌గ్రెడేషన్, ఆర్‌అండ్‌డి, మార్కెటింగ్ ఇన్సెంటివ్ వంటి ఖర్చుల క్రింద కన్పిస్తాయి. అందువల్ల తమవి సబ్సిడీలు కాదని, తాము వాటిని అట్లనే కొనసాగిస్తామని; భారత్ వంటి దేశాలు మాత్రం సబ్సిడీలు తొలగించాలని వితండవాదన చేస్తున్నాయి అగ్రరాజ్యాలు.

మానవ వనరులు, వ్యాపార పోటీ నియంత్రణ, పరిసరాల పరి...రక్షణ, కాలుష్య ...ప్రమాణాలు, ... నాణ్యతా ప్రమాణాలు వంటి వాటి విషయంలోనూ అగ్రరాజ్యాలు ఇదే మొండివైఖరి అవలంబిస్తున్నాయి. తాము ధనికులము, బల సంపన్నులం కాబట్టి వర్ధమాన దేశాలు తమ మాట విని తీరాలన్నది వీరి పట్టుదల. రెండేళ్ల క్రితం సియాటెల్ నగరంలో జరిగిన సమావేశంలో అప్పటి వాణిజ్య మంత్రి మురసోలి మారన్ అగ్రరాజ్యాలను గట్టిగా ప్రతిఘటించాడు. ఆ స్ఫూర్తితో ఈసారి వర్ధమాన దేశాలన్నీ భారత్ నాయకత్వంలో అనూహిత ప్రతిఘటన ప్రదర్శించాయి. వాణిజ్య మంత్రి అరుణ్‌జైట్లీ వృత్తి రీత్యా న్యాయవాది, అత్యంత మేధావి, అరుదైన వాక్చాతుర్యం కల్గిన వాడు కావడంతో వర్ధమాన దేశాల వాణిని విన్పించడంలో సఫలీకృతుడైనాడు. ఆయన ధాటికి అగ్రరాజ్యాలు తోకముడవక తప్పలేదు. ఫలితం - అగ్రరాజ్యాల ఇష్టాఇష్టాల ప్రకారం తీర్మానాలేవీ చేయకుండానే సమావేశం ముగిసిపోవడం. వారు వేయజూసిన వాణిజ్య ఉచ్చు నుంచి తృతీయ ప్రపంచాన్ని రక్షించి, అంతర్జాతీయ రాజకీయాలలో చరిత్రాత్మక విజయం సాధించింది భారతదేశం. ఎంతో అభినందించవలసిన విషయం ఇది.

## జమీన్‌రైతు

18-9-1953

పేజీలు : 12 వెల : 0-2-0

### మన మంత్రులెవరు?

ఆలూలేదు చూలూలేదు అన్నట్టు, ఎవరు నాయకుడు, ఎవరు ముఖ్యమంత్రి అనేది తేలలేదుగాని, మంత్రులెవరు అనే మీమాంస మాత్రం జరిగిపోతున్నది. ముఖ్యమంత్రి, మంత్రివర్గ సభ్యులపేర్లను, త్రివేదీ పిలిచేపార్టీ నాయకుడు - అంటే సంజీవరెడ్డిగారు - యిచ్చే ఏర్పాటుంటుందట. ప్రకాశంగారు ముఖ్యమంత్రి అనుకుంటే, మంత్రివర్గంలో ఏడుమందిగాక తొమ్మిదిమంది సభ్యులుండగలరని తెలుస్తున్నది. వుండేవారిలో సంజీవరెడ్డి, సంజీవయ్య, పట్టాభిరామారావు, మరొకరు కాంగ్రెసు పార్టీ నుండి; తెన్నేటి విశ్వనాథంగారు ప్రజాసోషలిస్టు పార్టీనుండి; గౌతు లచ్చన్నగారు లోక్ పార్టీనుండి; విశాఖజిల్లా బోర్డు అధ్యక్షుడు, స్వతంత్ర శాసన సభ్యుడు రొక్కం లక్ష్మీనరసింహంగారు, మిగిలి వుండేది ఆరుగురు సభ్యులుగల ప్రజాపార్టీకి లోక్‌పార్టీకి రెండు స్థానాలు యివ్వవలసి వస్తే వారికి యివ్వబడవచ్చు. ఇవి కేవలం వూహాగానాలేగాని, అధికారవార్తకాదు. అధికారవార్త పేర్లు కవరులోవచ్చే చిదంబర రహస్యం బయటపడనిదే తెలియదుగదా!

### గూడూరు ఆర్.యస్.యస్.

గూడూరు రాష్ట్రీయ స్వయంసేవక సంఘం వారు డబ్బుగా రూ817-12-

**50 ఏళ్ల క్రితం నాటి**

9 లున్నూ; 200 గుడ్డలు సేకరించిరి. ఈ ధనము, గుడ్డలు కూడా రాష్ట్రీయ స్వయం సేవక సంఘ సభ్యులచే నడవబడు సహాయ కేంద్రముల పర్యవేక్షణాధికారి సి.హెచ్. సుబ్రహ్మణ్య శాస్త్రి గారికి పంపబడినవని తాలూకా సంచాలక్ నం.రామమూర్తిగారు తెలియజేస్తున్నారు.

### నెల్లూరు ఆర్.యస్.యస్

నెల్లూరు ఆర్.యస్.యస్ శాఖ రూ 520 రూపాయల ధనము, 200 వస్త్రములు సేకరించారని తాలూకా సంఘ ప్రచారక్ యర్రంరెడ్డి రంగారెడ్డి గారు తెలియజేస్తున్నారు.

### నెల్లూరు మున్సిపల్ లైబ్రరీ అథారిటి

జిల్లా సెంట్రల్ లైబ్రరీ అథారిటి కేంద్ర గ్రంథాలయ భవనానికి స్వతంత్ర వుద్యానవనం వద్ద మునిసిపాలిటి 200 అంకణాల స్థలాన్ని యిచ్చింది. దీని ఖరీదు షుమారు 30వేల రూపాయలుంటుంది. దీనికి ప్రభుత్వ సమ్మతి గూడా వచ్చిందట.

ఈ స్థల సంపాదనకు కృషి జేసిన ఏ.వి.సుబ్బారెడ్డి గారిని, స్థలాన్ని యిచ్చిన మునిసిపాలిటీని మేమభినందిస్తున్నాము.

### గోదావరికి గడ్డి

గోదావరి వరదలలో పూర్తిగా నష్టబడ్డ రైతులకు సహాయంగా నెల్లూరు తహసిల్దారు శ్రీ దేవకొమ్ము శ్రీరాములు గారు మూడు వ్యాగనుల పశుగ్రాసాన్ని పంపారని వినడం సంతోషకరం. అధికారికి ప్రజాసేవాభిలాషే వుండాలిగాని,

తరువ 10పేజీలో

# ఎందుకీ "ఇంటింటి" రామాయణం

ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయ పార్టీలకు ఒక్కసారిగా ప్రజల మీద ప్రేమ పొంగిపొర్లుతుంది. తెలుగుదేశం పార్టీ ఇంటింటికి కార్యక్రమం ప్రారంభించి ప్రజల సమస్యలు తెలుసుకొంటున్నామని ప్రచార్భాటం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ కూడా జనజాగరణ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ధర్నాలు చేస్తోంది. బూత్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకున్న రాజకీయ పార్టీలకు ప్రజా సమస్యలు తెలియవా? ఎన్నికల సమయంలో ఏదో ఒక డ్రామా ఆడడం రాజకీయ పార్టీలకు రివాజయ్యింది. గతంలో కంటే ప్రజలు చైతన్య వంతులై వుండడం వల్ల అన్ని పార్టీల డ్రామాలు ప్రజలు గమనిస్తూనే వున్నారు.

నెల్లూరు సోలా జానకీదేవి

### బకింగ్‌హామ్ కాలువ పూడ్చేశారు

రాష్ట్రం కరవుతో తల్లిడిల్లి పోతున్న సమయంలో బ్రిటీష్ దొర బకింగ్‌హామ్, ప్రజలకు పని కల్పించను బకింగ్ హామ్ కాల్వను త్రవ్వించారు. ఇటీవల రొయ్యల గుంటలు బకింగ్ హామ్ కాల్వను మింగేశాయి. ఈ కాల్వలో పూడిక తీయిస్తే జల రవాణాతో పాటు పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయవచ్చు.

నెల్లూరు టివి నారాయణ

### స్వతంత్ర పార్కును అభివృద్ధి చేయండి

50ఏళ్ల క్రితం నెల్లూరు గాంధీ బొమ్మ సమీపంలో ఏర్పాటు చేసిన స్వతంత్ర పార్కులో ఇప్పటికీ నిత్యం జనసంచారముంటుంది. కాని పార్కులో ప్రాథమిక సౌకర్యాలు పూర్తిగా కొరవడ్డాయి. గతంలోలా అందమైన పూల మొక్కలు లేవు. లైట్లు వెలగడంలేదు. మంచినీటి సౌకర్యంలేదు. కూర్చునే బెంచీలు దెబ్బతినిపోయాయి. టి.వి. కూడా చెడిపోయింది. చింతారెడ్డి పాళెం డొంకలోని చిల్డ్రన్స్ పార్కును జిల్లా కలెక్టర్ లీజు కిచ్చేశారు. మునిసిపాలిటీకి ఈ పార్కును అభివృద్ధిచేసే సత్తా లేనందు వల్ల చిల్డ్రన్స్ పార్కుకు వచ్చే లీజు మొత్తాన్ని స్వతంత్ర పార్కు అభివృద్ధికి వినియోగించడం బాగుంటుంది.

నెల్లూరు సాధుకృష్ణప్రసాద్

## జనవాణి

### నెల్లూరు టీచర్లకు జాతీయ అవార్డులు

ఈ పర్యాయం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని ఇద్దరు నెల్లూరీయులు స్వీకరించడం విశేషం. బహుదా ప్రశంసార్హం. వీరిలో ఒకరు బుచ్చికి చెందిన వెంకట నారాయణ కాగా, రెండో వ్యక్తి శ్రీమతి అన్నమ్మ. ప్రస్తుతం విశాఖపట్నంలోని మల్కాపురం మునిసిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో హెడ్ మిస్ట్రెస్‌గా పని చేస్తున్న అన్నమ్మ పుట్టినిల్లు నెల్లూరు టౌన్‌లోని జేమ్స్‌గార్డన్. విద్యాభ్యాసం డికెడబ్ల్యు కాలేజిలో కొనసాగింది. వివాహానంతరం 1971 తర్వాత విశాఖలో స్థిరపడి 1973 లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించింది. పేద విద్యార్థులకు చేతనైన సాయం చేయడమే జీవిత ధ్యేయంగా పరిశ్రమిస్తున్న అన్నమ్మ సార్థక నామధేయురాలు. జాతీయ అవార్డు పొంది నెల్లూరు కీర్తిని ఇనుమడింప జేసిన ఇద్దరు టీచర్లకు నా అభినందనలు.

విశాఖపట్నం ఎం. రామమూర్తి

### జెఎస్‌రెడ్డి అభినందనీయుడు

నెల్లూరు టౌన్‌హాల్‌కు ఎంతో ఘనమైన చరిత్ర వుంది. రావుబహదూర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి కలల ప్రతిరూపమైన టౌన్‌హాల్‌ను వదాన్యుడు జెఎస్‌రెడ్డి 40లక్షల రూపాయలు ఖర్చు

తరువ 10వపేజీలో


విమల్ జంక్షన్‌లో విజయదశమి, దీపావళి వస్త్రోత్సవం
ఇపుడు అతి తక్కువ ధరల్లో అందరికీ అందుబాటులో

హై క్వాలిటీ ప్యాంట్ బిట్ షర్ట్ బిట్‌తో కలిసి కేవలం 199/-రూ॥లకే

హై క్వాలిటీ రెడీమేడ్ ట్రౌజర్ మరియు రెడీమేడ్ షర్ట్ (లేక) హైక్వాలిటీ రెడీమేడ్ కాటన్ జీన్స్ మరియు టీషర్ట్‌తో కలిసి కేవలం 399/-రూ॥లకే

కేవలం రు.200/-ల కొనుగోలుపై ఇచ్చే లక్కీ కూపన్‌పై "హీరోహోండా", "కలర్ టి.వి.", గోల్డ్ చైన్ మర్కెన్నో విలువైన బహుమతులు గెలుపొందండి!




లక్కీడ్రా తేది 30-10-2003 త్వరపడండి

విమల్ జంక్షన్ కాపువీధి నెల్లూరు

DEALERS : RAYMOND, VIMAL, DIGJAM, ARVIND.

రిలయన్స్ మొబైల్ ఫోన్ 501 రూ॥లకే సంప్రదించండి

# దుకాన్ మకాన్! హాంఫట్!!

ఎటువంటి ఆర్థిక ఆధారంలేని నిరుపేద మైనార్టీల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దుకాన్-మకాన్ పథకం జిల్లాలో దారితప్పి పోయింది. అధికార పార్టీకి చెందిన మైనార్టీ నాయకులు చెప్పిన వారికే ఈ పథకపు ప్రయోజనాలు అందుతున్నాయే తప్ప అర్హులకు న్యాయం జరగడం లేదు.

### నిబంధనలు హుళక్కి

పేరుకే ఎంపిక కమిటీలు, పత్రికల్లో ప్రకటనలు దర్శనమిస్తున్నాయి. దుకాన్-మకాన్ పథకంలో మైనార్టీలకు 55వేల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తారు. జిల్లాలో264 మందిని, నెల్లూరు మునిసిపాలిటీ పరిధిలో 64 మందిని ఎంపిక లక్ష్యంగా పెట్టుకొన్నారు. లబ్ధిదారులు నేరుగా డబ్బులు తీసుకోవడానికి వీలులేదని గృహ నిర్మాణ సంస్థ ద్వారా ఇల్లు కట్టించి ఇవ్వాలని నిబంధన వుంది. వ్యాపారానికి కొటేషన్ ఇచ్చిన సంస్థకు డైరెక్ట్‌గా చెక్కు ఇవ్వాలి. ఇచ్చే రుణం 55వేల రూపాయల్లో 20వేల రూపాయలు సబ్సిడీ వస్తుంది. మండలాల్లో ముందు ఈ దరఖాస్తులను స్వీకరించి మైనార్టీ కార్పొరేషన్‌కు పంపాలి. జిల్లా స్థాయిలో ఎంపిక కమిటీ కన్వీనర్, మైనార్టీ కార్పొరేషన్ ఫైనాన్స్ అధికారి దరఖాస్తులను పరిశీలించి, కలెక్టర్ ఛైర్మన్‌గా వున్న కమిటీ ముందుంచాలి. కలెక్టర్ చివరన వీటిమీద ఆమోద ముద్ర వెయ్యాలి. కాని ఎంపిక ప్రక్రియలకు పాతరవేసి తెలుగుదేశం మైనార్టీ నాయకులు ఇచ్చిన లిస్ట్‌ను ఓకే చేసి పేద మైనార్టీలకు అన్యాయం చేయను రంగం సిద్ధమయ్యింది. జిల్లా కలెక్టర్ ఈ వ్యవహారాలను పరిశీలించి సరిదిద్దాల్సి వుంది.



శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో హెపటైటిస్-బి వ్యాక్సిన్ ఉచితంగా వేసిన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డితో డాక్టర్ మల్లికార్జునరెడ్డి, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి మందిర కమిటీ ఛైర్మన్ మన్నెం అమరనాథరెడ్డి

# చీటీల పేరుతో ఛీటింగ్

చీటీల పేరుతో ఇరవై లక్షల రూపాయలు దండుకొని రాత్రికి రాత్రే పరారైన మహిళ ఉదంతమిది. బాలాజీ నగర్‌కు చెందిన సుశీలమ్మ అనే మహిళ బాలాజీనగర్‌లో ఒక అద్దె ఇంట్లో చేరింది. చుట్టు ప్రక్కల వారికి వెయ్యి, రెండువేలు అప్పులిచ్చి డబ్బున్న మనిషిలా నమ్మించింది. ఆ తర్వాత పదివేల నుంచి ఐదు లక్షల వరకు చీటీలు నిర్వహించింది. డబ్బంతా బాగా జమ పడ్డాక వారం రోజుల క్రిందట రాత్రికి రాత్రే ఇల్లు ఖాళీచేసి వెళ్లిపోయింది. అయితే బాడుగకు వున్న ఇంటి యజమానురాలికి మాత్రం పొదలకూరు రోడ్డులో సొంతంగా కట్టుకున్న ఇంట్లోకి మారుతున్నట్లు చెప్పింది. చీటీల మోసగత్తెది గుంటూరు జిల్లా సత్తెనపల్లెని ఆమె చేతిలో మోసపోయిన కొందరు అక్కడకు వెళ్లి చూసి వచ్చినా ప్రయోజనం లేదు. సుశీలమ్మ ఒంగోలు, కడపలకు వెళ్లి వుండవచ్చని అక్కడకూ కొందరు బయలుదేరి వెళ్లారు. మోసపోయిన వ్యక్తులు ఇంకా పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. కేవలం ఇరవై వేల రూపాయలు అప్పులిచ్చి ఇరవై లక్షల రూపాయలు పట్టుకెళ్లిన సుశీల తెలివిని మెచ్చుకుండా వుండగలమా?

### 20లక్షలతో పరార్

### భట్టురాజ సంక్షేమ సంఘం కార్యాలయం

జిల్లా భట్టు రాజ సంక్షేమ సంఘం కార్యాలయాన్ని నెల్లూరు రాయాజీ వీధిలో కూరపాటి లింగరాజు 8తేది ప్రారంభించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముక్కంటిరాజు జ్యోతి ప్రజ్వలన చేశారు. భట్టురాజ కులస్తుల సంక్షేమానికి నిరంతరం అందుబాటులో వుంటానంటున్నాడు. సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ పోలీస్ అధికారి సుబ్బరామరాజు.

# పోస్టల్ 'సెక్యూరిటీ' ఛీటింగ్

ప్రతి ప్రభుత్వ శాఖలోనూ కుంభకోణాలు నిత్యకృత్యమయ్యాయి. నెల్లూరు పెద్ద పోస్టాఫీసులో లేని సెక్యూరిటీ గార్డుల పేరిట ఏడాదికి లక్ష రూపాయలు పైగా స్వాహా చేసేస్తున్నట్లు తెలిసింది. నెల్లూరు పెద్ద పోస్టాఫీసులో వివిధ లావాదేవీల క్రింద నిత్యం లక్షలాది రూపాయలు జమవుతుంటాయి. ఈ మొత్తం ఇక్కడ సేఫ్‌లో పెట్టుకొనే అవకాశం లేకపోవడంతో రోజూవారి ఖర్చులకుగాను ఐదులక్షల రూపాయలు వుంచుకొని మిగతా మొత్తం బ్యాంక్‌లో జమచేస్తారు. బ్యాంకులో జమ చేసేందుకుగాను డబ్బు తీసుకొని వెళ్లే సమయంలో డబ్బుకు సెక్యూరిటీ గార్డుల కోసమంటూ ప్రతి నిత్యం మూడు వందల రూపాయలు డ్రా చేస్తున్నారు. కాని పెద్ద పోస్టాఫీసులో ఈగార్డుల వ్యవస్థే లేదు. ఇద్దరు పోస్టల్ ఉద్యోగులే ఎటువంటి సెక్యూరిటీ లేకుండా ఈ డబ్బు తీసుకెళ్లి బ్యాంకులో జమ చెస్తున్నారు. లేని సెక్యూరిటీ పేరిట వున్నట్లు నెలకు తొమ్మిది వేల రూపాయలు డ్రాచేసుకుంటున్నారు. గత ఐదేళ్లుగా ఈ కార్యక్రమం నిరాటంకంగా జరిగిపోతున్నది. పోస్టల్ శాఖలో ఇటువంటి అక్రమం. ఘోరం. ఈ విషయమై పోస్టల్ శాఖ ఉన్నతాధికారులు దర్యాప్తు చేయించాల్సివుంది.

### పెద్ద పోస్టాఫీసే కేంద్రం

### తలుపులు మూసేసి అవినీతిని నిరోధిస్తాం!

ఊటి కార్యాలయం తలుపులు మూసేసి అవినీతి, అక్రమాలను జరగ

తరువాయి 11వ పేజీలో

# కబళిస్తోన్న కలుషిత నీరు

నెల్లూరు పట్టణంలోని ప్రధాన ఆసుపత్రులన్నీ అతిసార, విషజ్వరాలు, కామెర్లు సోకిన వారితో కిటకిటలాడుతున్నాయి. కామెర్లు సోకి ఈ వారంలో పట్టణంలో ఇద్దరు పిల్లలు మరణించారు. మూలపేటకుచెందిన ఆరేళ్ల పాప సరోజ, వెంకటేశ్వర పురానికి చెందిన రెండేళ్ల బాబు కిరణ్ కామెర్ల వ్యాధితో మృతి చెందారు. కలుషితమైన నీటివల్లే ఈ మరణాలు సంభవించినట్లు పట్టణంలో ప్రముఖ చిన్న పిల్లల డాక్టర్ చెప్పారు. గత వారం పదిరోజులుగా కామెర్లతో బాధపడుతూ చిన్నపిల్లల ఆసుపత్రులకు వచ్చేవారు ఎక్కువయ్యారు. శంకరాగ్రహారంలోని రామచంద్రారెడ్డి హాస్పిటల్ తోపాటు జైభారత్, ప్రభుత్వాసుపత్రుల్లో వందలాది మంది పిల్లలు, పెద్దలు విషజ్వరాలు, కామెర్ల వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. మునిసిపాలిటీ సరఫరా చేసే మంచినీరు బాగా కలుషితమై పోయింది. పట్టణంలో వాటర్ పైప్‌లైన్‌లలో లెక్క లేనన్ని లీకేజీలు, డ్రైనేజీ నీళ్లు, వాటర్ పైప్‌లైన్లతో కలవడం వల్ల నవాబుపేట, పొదలకూరు రోడ్డు, బాలాజీనగర్ ప్రాంతాల్లో నిత్యం అతిసార కేసులు కనపడుతూనే వున్నాయి. వెంగళ రావు నగర్, గాంధీనగర్, జనార్దనరెడ్డి కాలనీ, వెంకటేశ్వరపురం, గుర్రాల మడుగు సంఘం, చింతారెడ్డిపాళెం డొంక ప్రాంతాల్లో కొళాయిల్లో వస్తున్న మంచి నీటిలో పురుగులు కన్పిస్తున్నాయి. మంచినీటి సరఫరా లోటుపాట్లను మెరుగు పరిస్తే గాని నెల్లూరు ప్రజలను వ్యాధులు వదలవు.

### నెల్లూరులో ప్రబలుతున్న కామెర్లు, అతిసార

### నీచ భర్తను నరికిచంపిన భార్య

కామంతో కన్ను మిన్ను కానక నీచత్వానికి దిగజారిన భర్తను భార్య గొడ్డలితో నరికి చంపిన సంఘటన నెల్లూరులో సంచలనం సృష్టించింది. నెల్లూరు పోలీస్ కార్యాలయంలో మంగలిపని చేసే శేఖరయ్యకు ముగ్గురు కుమార్తెలు. అల్లూరు, లేబూరులో ఇద్దరు కుమార్తెలనిచ్చాడు. కట్నం లేకుండా కడప నుంచి కోడలిని తెచ్చుకొన్నాడు. ఒక రాత్రి కోడలిని చెరిచే ప్రయత్నం చేశాడు. ఆమె భయపడి కేకలుపెట్టడంతో అందరూ లేచి సర్దిచెప్పారు. మరొక రోజు స్నానం చేస్తుండగా చేయిపట్టుకోవడంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయిందట. అప్పటి నుంచి శేఖరయ్య ఆఖరి కుమార్తె లీలావతమ్మను ప్రతిరాత్రి వేధించనారం

తరువాయి 11వపేజీలో

# ఆరోగ్య పథకానికి అనారోగ్యం

ప్రధానోపాధ్యాయులు, వైద్యాధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రాథమిక పాఠశాలల్లో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విద్యార్థుల ఆరోగ్య పథకం కాగితాలకే పరిమితమయ్యింది. 1993లో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. నెలకొకసారి మండలంలోని ప్రాథమిక పాఠశాలను ప్రభుత్వ వైద్య సిబ్బంది విధిగా సందర్శించి పిల్లలందరికీ వైద్య పరీక్షలు చేయాలి. ఈ వివరాలన్నీ ఒక రికార్డులో క్రమం తప్పకుండా నమోదు పరచాలి. స్వల్ప అనారోగ్య లోపాలతో బాధపడుతున్న పిల్లలకు క్రమం తప్పకుండా మందులు పంపిణీ చేయాలి. దీర్ఘకాలిక వ్యాధులుంటే జిల్లా కేంద్రాల్లోని ఆసుపత్రులకు, అక్కడా నయం కాని వ్యాధులను ప్రభుత్వ నిర్వహణలోని ఉన్నత వైద్య సంస్థలకు పంపాలి. కాని ప్రారంభించిన ఆరునెలలకే ఈ పథకం మరుగున పడిపోయింది. వాస్తవానికి ఐదోతరగతి పాసై వేరే పాఠశాలల్లో చేరేందుకు వెళ్తున్న విద్యార్థినీ విద్యార్థులకు టిసితో పాటు వైద్య ఆరోగ్య పరీక్షల కార్డు విధిగా ఇవ్వాలి. హైస్కూల్ విద్య వరకు ఇటువంటి రికార్డు విధిగా వుండాలి. కాని జిల్లాలోని ఏ పాఠశాలలోనూ ఈ రికార్డులు సక్రమంగా నడిపినట్లు కానరావడం లేదు. అంటువ్యాధులు ప్రబలినప్పుడు వైద్య ఆరోగ్య సిబ్బంది వెళ్లి నామ మాత్రపు వైద్య పరీక్షలు చేస్తున్నారు. ప్రభుత్వం ఈ పథకం పట్ల చూపుతున్న నిర్లక్ష్యం వల్ల చిన్నపిల్లల్లో మెదడు, గుండె, పోలియో వంటి వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించ లేకపోతున్నారు. ఈ పథకాన్ని పటిష్టంగా అమలు పరిస్తే పిల్లలను మాయదారి రోగాల బారిన పడకుండా కాపాడిన వారవుతారు.

### పట్టించుకొనే వారెవరు?

### రైళ్లలో దొంగతనాలు చేసేవారి అరెస్ట్

రైళ్లలో ప్రయాణీకుల మాదిరి వ్యవహరిస్తూనే ప్రక్కనున్న వారికి బిస్కెట్లు, కూల్‌డ్రింకుల్లో మత్తుమందు కలిపి ఇచ్చి వారు స్పృహ కోల్పోయిన వెంటనే దోచుకొనే ముఠాను రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి వద్దనుంచి 35వేల రూపాయల విలువ చేసే బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. బీహార్ రాష్ట్రం బేగుసరయి జిల్లా పేడార్ తాలుకా ధనియపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ బషీర్, మహమ్మద్ మున్వర్, బాలా మెహతాలు నెల్లూరు జిల్లాలో పలు రైల్వే దొంగతనాలు చేశారు. 2002 సంవత్సరంలో గూడూరు-చెన్నై రైల్వేస్టేషన్ల మధ్య కావేరి ఎక్స్‌ప్రెస్ జనరల్ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణిస్తున్న ఉత్తర ప్రదేశ్‌కు చెందిన జయప్రకాష్ మరో ముగ్గురు ప్రయాణీకులకు బిస్కెట్లలో మత్తు మందు కలిపి ఇచ్చి ఐదు వేల రూపాయల విలువచేసే బంగారు నగలు దోచుకున్నారు. 2002 సెప్టెంబర్ 21తేది నెల్లూరు బిట్రగుంట రైల్వే స్టేషన్ల మధ్య కావేరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణీకుడు సుబేదార్ తివారికి కూల్‌డ్రింకుల్లో మత్తు మందు కలిపి అతని వద్ద కూడా బంగారు చైన్ లాగేశారు. అదే సంవత్సరం నవంబర్ 15తేది రేణిగుంట స్టేషన్లో ఆగివున్న ముంబాయి - చెన్నై ఎక్స్

తరువాయి 11వపేజీలో

## జిల్లా వార్తలు

# కాసులిస్తే "ఖైదీ గారూ..."

### కావలి జైలులో మామూళ్ల దర్బార్

కాసులిచ్చిన ఖైదీలకు కావలి సబ్‌జైలులో రాచమర్యాదలు జరుగుతున్నాయి. కాసులు కురుస్తుండడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కావలి సబ్‌జైలులో రిమాండ్ ఖైదీలను ఉంచుతారు. వారిని మళ్లీ కోర్టుకు హాజరు పర్చేలోపల వారిని చూసేందుకు ఖైదీలకు సంబంధించిన వారు వస్తుంటారు. వీరి రాకే సిబ్బందికి కాసుల వర్షం కురిపిస్తుంది. నిబంధనలు ప్రకారం ప్రభుత్వం అనుమతించబడిన సమయంలోనే సందర్శకులను జైలులోకి అనుమతించాలి. అయితే సిబ్బంది మామూళ్లకు కక్కుర్తిపడి ఎప్పుడు పడితే అప్పుడు సందర్శకులను జైలులోకి అనుమతివ్వడంతో తినుభండారాలు, సిగిరెట్లు, బీడిలు, అగ్గిపెట్టెలు, భోజనం, టిఫెన్ వంటివి యథేచ్ఛగా అనుమతిస్తున్నారు. దీంతో జైలులో వున్నవారికి రాజ మర్యాదలు జరుగుతున్నాయి. ఇటీవల కావలి మండలానికి చెందిన కొందరు గ్రామస్థులు, గ్రామనేత జైలులో వుండడంతో, వారిని ఎటువంటి ఇబ్బంది పెట్టకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ఐదువేల రూపాయలు తీసుకుని బట్టలు, భోజనం, అగ్గిపెట్టెలు, సిగిరెట్లు పండ్లు ఇంటి నుండే తీసుకవెళ్లేందుకు అనుమతించారు. భోజనాలు ఖైదీలే స్వయంగా ఏర్పాటు చేసుకోవడంతో వారికి పెట్టే భోజనం ఖర్చులు, సిబ్బంది జేబుల్లోకి చేరుతుంది. డబ్బులు లేనిదే సందర్శకులు ఎవరినీ లోపలికి అనుమతించడం లేదు. ఖైదీలకు పెట్టే ఆహారం కూడా సక్రమంగా పెట్టడం లేదని ఫిర్యాదులున్నాయి.



పొణకా కనకమ్మ వర్ధంతి సందర్భంగా నెల్లూరులోని విశ్వభారతి అంధుల పాఠశాలలో దుప్పట్లు పంచుతున్న కాంగ్రెస్‌నేత కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మందా బాబ్జి, ఖాజామొహియుద్దీన్ తదితరులు.

# ఇదో టైప్ "దారిదోపిడీ"

### కడప రూట్లో పోలీసు న్యాయం

జాతీయ రహదారిపై దోపిడీలను అరికట్టాల్సిన పోలీసులే మామూళ్ల కోసం దోపిడీ దొంగల్లా మారితే భాదితులు ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి. కడప ముంబాయి జాతీయ రహదారిలో జిల్లా సరిహద్దుల్లో తరచూ దోపిడీలు జరుగుతుండడంతో జిల్లా పోలీసు యంత్రాంగం రాత్రిపూట రోడ్డుమీద పెట్రోలింగ్ ఏర్పాటు చేసింది. దీని బాధ్యత మర్రిపాడు పోలీసులకు అప్పజెప్పారు. అయితే కాపలాకాయాల్సిన పోలీసులు ఆ రోడ్డు మీద పోయే ప్రతి వాహనం ఆపి డబ్బులు ఇవ్వనిదే కదలనివ్వడం లేదు. మీకోసమే తిరుగుతున్నాం అంటూ డబ్బులు లేవన్నా కూడా లారీల నుండి తమ జీపులో ఏర్పాటు చేసుకున్న రబ్బర్ ట్యూబ్ సహాయంతో క్యానులోకి డీజిల్ తీసుకొని మీ పని అయిపోయింది పొమ్మని చెబుతున్నారు. కొత్త రకం మామూళ్ల దోపిడీని మర్రిపాడు పోలీసులు ప్రవేశ పెట్టడంతో వాహన చోదకులు రాత్రిళ్లు ప్రయాణం చేయాలంటేనే హడలి పోతున్నారు.

### మామూళ్లు ఇచ్చి బిల్లులు చేయించుకోండి

పనికి ఆహారం వంటి అభివృద్ధి పనులు చేసి సంవత్సరం పూర్తి కావస్తున్నా ఇంజనీర్లు బిల్లులు పూర్తి చేయడం లేదని కాంట్రాక్టర్ల అవతారమెత్తిన తెలుగు తమ్ముళ్లు కావలి ఎమ్మెల్యే వేణుగోపాలరెడ్డి వద్ద వాపోయారు. దీనికి సమాధానంగా ఆయన మామూళ్లు ఇచ్చి త్వరగా బిల్లులు

తొరవ 7వపేజీలో

# ప్రైవేట్ 'జలగ' కాలేజీలు

సాధారణంగా మనిషిని కాని పశువును గాని జలగలు పట్టుకొంటే కొద్దిసేపు రక్తం పీల్చి వదిలేస్తాయి. కాని బుచ్చిరెడ్డిపాళెం ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు జలగల కంటే హీనంగా ప్రవర్తిస్తున్నాయి. దీనికి ఉదాహరణగా ఇటీవల జరిగిన స్కాలర్ షిప్పుల స్వాహా, మొన్న ప్రాక్టికల్స్ పేరుతో జరిగిన మోసానికి తోడుగా పరీక్ష ఫీజుల పేరుతో విద్యార్థినీ విద్యార్థుల నుంచి లక్షల రూపాయలను స్వాహా చేసేందుకు రంగం సిద్ధం చేశారు. ఇంటర్ మీడియట్ బోర్డు మొదటి సంవత్సరం పరీక్ష ఫీజును ఒక్కొక్క విద్యార్థికి 160 రూపాయలుగా నిర్ణయిస్తూ ఈ నెల 29 వరకు గడువును పెంచింది. బుచ్చిరెడ్డి పాళెం ప్రైవేటు కళాశాలలు మాత్రం ఒక్కొక్క విద్యార్థి నుంచి 510రూపాయలు ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నాయి. ఈ విధంగా బుచ్చి, సంగం మండలాలలోని ఏడు కళాశాలలో వెయ్యి మంది వరకు మొదటి సంవత్సరం పరీక్షలు వ్రాస్తున్నారు. ఒక్కొక్క విద్యార్థికి 510రూపాయల చొప్పున వెయ్యి మంది విద్యార్థులకు దాదాపుగా ఏడు లక్షల రూపాయలు వసూలవుతుంది. దీనిలో ఐదు లక్షల రూపా యల వరకు ప్రైవేటు కళాశాలలు కొట్టేస్తున్నాయి. బుచ్చి, సంగం మండలాలలో మొత్తం ఏడు ప్రైవేటు కళాశాలలు

### ఫీజుల పేరుతో జేబుకు చిల్లు

ఉండగా వాటిలో సాయినాథా, ఎన్.పి.ఎమ్, బెజవాడ బుజ్జమ్మ కళాశాలలకు ప్రభుత్వ గుర్తింపు వుంది. మిగతా కాలేజీలైన వివేకానంద, సిద్దార్థ, విజ్ఞాన జ్యోతి, కె.ఎ.ఆర్. జూనియర్ కాలేజీలకు ప్రభుత్వ గుర్తింపు లేదు. బుచ్చిలో బెజవాడ బుజ్జమ్మ, సంగంలో ఎన్.పి.ఎమ్ కళాశాలలకు ప్రభుత్వ గుర్తింపు ఉన్నప్పటికీ వాటిని మూసేసి కొన్నిసంవత్సరాలయ్యింది. వాటి మీద ఎన్‌రోల్ మెంట్ మాత్రమే జరిపి కళాశాల యజమానులైన బెజవాడ ఓబులరెడ్డి, పాపూరు కృష్ణయ్యలు లక్షలు సంపాయిస్తున్నారు. విద్యార్థుల దగ్గర అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నా వీరు పట్టించుకోరు. మొదటి సంవత్సరం పరీక్ష ఫీజుకే ఏడు లక్షలు వసూలు కాగా మిగతా రెండవ సంవత్సరం పరీక్ష ఫీజుకు ప్రాక్టికల్స్ అంటూ ఎంత వసూలు చేస్తారో అర్థంకాని పరిస్థితి నెలకొనివుంది. అక్రమ ఫీజుల వసూలు గురించి జిల్లా ఎస్.ఎఫ్.ఐ నాయకులు యాజమాన్యాలను అడగ్గా, వారు అడిగిన వారిని మెడపట్టి బయటకు గెంటడం, తదుపరి పోలీసు కేసులతో ప్రైవేటు కాలేజీలు గబ్బుపట్టి పోతున్నాయి. జిల్లా కలెక్టర్ ప్రైవేటు కళాశాల గుర్తింపు, వాటి అక్రమ ఫీజుల విషయమై ఒక్కసారి పరిశీలిస్తేకాని వారి ఆగడాలు ఆగేటట్లు లేవు. కలెక్టరు ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని బుచ్చి ప్రజల అభిలాష.

# సర్కార్ సొమ్ముకు ప్రైవేట్ సోకు

### ఆత్మకూరులో ఇదో చిత్రం

ప్రభుత్వ పాఠశాలల కోసం కేటాయించిన కంప్యూటర్లు విద్యాశాఖాధికారుల అవినీతి మూలంగా ప్రైవేటు పాఠశాలకు తరలివెళ్లిన విషయం ఆత్మకూరులో చర్చనీయాంశ మయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది ఎంపిక చేసిన కొన్ని జిల్లా పరిషత్ పాఠశాలలకు కంప్యూటర్ ల్యాబ్‌ల కోసం ఒక్కొక్క దానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసింది. ఈ ఐదు లక్షలతో కంప్యూటర్లు, ఫర్నిచర్, విద్యుత్, టెలిఫోన్, ఏసి సౌకర్యం పాఠశాలల్లో కల్పించుకోవాలి. ఆత్మకూరులోని జిల్లా పరిషత్ వెస్ట్ హైస్కూల్‌కు ఈ మొత్తం కేటాయించారు. కాని కావలి డివిజన్ ఉప విద్యాధికారి వీటిని లోపాయకారి ఒప్పందంతో ఇక్కడే వున్న ప్రైవేటు హైస్కూల్ ప్రియదర్శినికి ఇచ్చేశారు. విద్యాశాఖలో జరుగుతున్న అవినీతిని గురించి ఉన్నతాధికారులు పట్టించుకోవడం మానేయడంతో వీరంతా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

### కృష్ణాయాదవ్ దిష్టిబొమ్మ దగ్ధం

బోగోలు మండలంలో రాజకీయాలు వేడెక్కాయి. తెలుగు దేశం పార్టీ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మొదలెట్టిన రోజే, కాంగ్రెస్ పార్టీ బోగోలు సెంటర్‌లో కృష్ణాయాదవ్ దిష్టిబొమ్మను తగులబెట్టింది. మరుసటిరోజు బిజెపి కార్యకర్తలు ఇదే దారిన నడిచారు. తెలుగు దేశం పార్టీకి ఈ దిష్టి బొమ్మల దగ్ధం వ్యవహారం పెద్ద తలనొప్పిగా తయారయ్యింది.

# ఇంటింటి "తూతూ" ప్రచారాలు

తోటపల్లి గూడూరు మండలంలో దేశం ఇంటింటి ప్రచారం కేవలం నాయకులఇళ్లకే పరిమితమయ్యింది. మండల పార్టీ కన్వీనర్ కొణతం రఘుబాబు, ఎంపిపి సురేంద్ర కరపత్రాలు సిద్ధం చేసి ఆయా గ్రామాలకు చేర్పించినా, ఆయా గ్రామాల నాయకులు పెద్దగా స్పందించిన దాఖలాలు కనపడలేదు. తోటపల్లిగూడూరు, ఇస్కపాళెంలో మంత్రి ప్రచారానికి వచ్చి హాజరేసుకోవడం తప్ప పట్టుమని ఇళ్లకు తిరిగిన వారేలేరు. వరిగొండ గ్రామంలో నాయకులంతా దేశంలోనే ఉన్నామని పైకి నిరూపించుకున్నారు. ఈదూరు, మల్లిఖార్జున పురంలో ప్రచారం తూతూ మంత్రంగా నిర్వహించారు. పొట్లపూడిలో మేకల వెంకట శేషయ్య, ఎంపిపితో భీష్మించుకొని తన వరకు ప్రచారం చేసుకొన్నారు. సౌత్ అములూరు నాయుళ్లకాలు బైట పెట్టకుండా పార్టీ ప్రచారం సాగించారు. కొత్తపాళెంలో ప్రచారం వద్దనుకున్నట్టున్నారు నాయకులు. ఇక అతిపెద్ద పంచాయితీ సర్వేపల్లి నియోజకవర్గంలో ఒకే ప్రాంతంలో ఆరు వేల ఓట్లు గలిగి, బిసిలు అధిక సంఖ్యాకులుగా ఉన్న కోడూరులో ముఖ్య నాయకులు ప్రచారం తమకు పట్లేదనుకున్నట్టున్నారు. ఈ ప్రాంత దేశం సారథి మంత్రి అనుచరుడు కావల్‌రెడ్డి రవీంద్రారెడ్డి వ్యాపార రంగంపై దృష్టి పెట్టడంతో ఆయనకు ధీటైనవారు లేక పోవడంతో పార్టీ ఒంటరిదైంది. పార్టీ కర పత్రాలన్నీ

### సర్వేపల్లిలోనే స్తబ్దత

రవీంద్రారెడ్డి ఇంట్లోనే ఉండిపోయాయి. ఈ పంచాయితీలో సరికొత్త రాజకీయ సమీకరణలు జోరుగా సాగుతున్నాయి. రవీంద్రారెడ్డి తెరమరుగైతే కావల్‌రెడ్డి వెంకటరమణారెడ్డి, నరేంద్ర రెడ్డి తమ ఆధిక్యతను నిరూపించుకోవడానికి కసరత్తు ప్రారంభించారు.

### ఎఎస్‌పేటలో ఇంటలిజెన్స్

అనుమసముద్రంపేటకు హైదరాబాద్ నుంచి ఇంటలిజెన్స్ అధికారులు ప్రత్యేకంగా తరలి వచ్చారు. ఇక్కడ జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రిని, మాజీ ఎమ్మెల్యే కొమ్మిలక్ష్మయ్య నాయుడు పరుష పదజాలంతో నిందించిన విషయమై ఆరా తీశారు. పత్రికల్లో వచ్చిన వార్తల కన్నా నీచమైన భాషలో 'కొమ్మి' తిట్టినట్లు పలువురు నాయకులు ఇంటలిజెన్స్ అధికారులకు చెప్పారు. విషయం తెలుసుకున్న కొమ్మి లక్ష్మయ్య నాయుడు మరోసారి నాయకులను నోరారా తిట్టిపోశారు. కొమ్మిపై అధిష్టాన వర్గానికి ఎమ్మా రాజేశ్వరమ్మ కూడా ఫిర్యాదు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

### కాంట్రాక్టర్ వ్యాన్‌లో తిరుగుతున్న ఆర్డీఓ!

ప్రభుత్వం ఇచ్చిన వాహనం వున్నా సౌకర్యంగా లేదన్న సాకుతో ఒక కాంట్రాక్టర్ ఏర్పాటు చేసిన వాహనంలో తిరుగు

తొరవ 11వపేజీలో

# నెల్లూరు ముచ్చట్లు

విశ్లేషకుడు

## వైస్‌ఛైర్మన్ బహిష్కారం

నెల్లూరు మునిసిపల్ వైస్ ఛైర్మన్ హాజీ సయ్యద్ సందాని భాషాను కాంగ్రెస్ నుంచి బహిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున కార్యకర్తలందరూ అత్యుత్సాహంగా జనజాగరణలో పాల్గొనే సమయంలోనే ఈ బహిష్కరణ ప్రకటన వెలువడడం పొరపాటు.



సందాని ఆరు నెలల క్రితం వరకు ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డితో అన్నదమ్ముడి కంటే అధికంగా కలిసి తిరిగాడు. ఆ తర్వాత ఏమైందో- ఆగర్భ శత్రువుగా పరిగణించడం మొదలు పెట్టాడు. ఛైర్మన్ అనూరాధతో సాన్నిహిత్యం పెరిగే కొద్దీ - ఎమ్మెల్యేతో దూరం పెరిగి పోయింది. సందాని తమ ప్రక్కకు రావడంతో తెలుగు దేశం కౌన్సిలర్లు, ఛైర్మన్ కలిసి కాంగ్రెస్ కౌన్సిలర్ల చేత మూడు చెరువుల నీళ్లు త్రాగిస్తున్నారు. ఆ బాధ భరించలేక, ఓర్పు నశించి పార్టీనుంచి బయటకు పంపేశారు.

మైనారిటీ హక్కుల పరిరక్షణ నినాదంతో జెండావీధి రాజకీయాలలో వెలుగొందుతున్న సందాని - బిజెపితో నెయ్యం చేసే తెలుగుదేశం వైపు ఆకర్షింపబడడం దురదృష్టకరం. తన రాజకీయ జీవితంలో సరిదిద్దుకోలేని తప్పు చేశాడు.

## జిల్లా మంత్రి, సివిల ఆరోపణాస్త్రాలు

జిల్లా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కర్ణాటకలో ఒక కరెంట్ ప్రాజెక్టు మంజూరు చేయించుకున్నాడని; మంత్రయ్యేనాటికి ఏడెకరాల చేపల చెరువు, 10లక్షల అప్పు వుండిన వాడికి -50కోట్ల ప్రాజెక్టు కట్టే డబ్బెక్కడిదని ప్రశ్నిస్తూ-డిసిసి అధ్యక్షుడు సివిశేషారెడ్డి ఒక ఆరోపణల జాబితాను పత్రికలకు విడుదల చేశాడు. ఇదికాక, ఆంధ్రలో మరి మూడు విద్యుత్ ప్రాజెక్టులలోనూ మంత్రికి భాగస్వామ్యం; కనుపూరు కాలువ లైనింగ్ పని కాంట్రాక్టు; బుడ్డి డైయిస్ రిపేర్ల కాంట్రాక్టు వంటివి వున్నాయి జాబితాలో!

చంద్రమోహన్ రెడ్డి ఈ ఆరోపణలకు సమాధానం ఇచ్చి వుంటే బాగుండేది. కాని అది వదలి పెట్టి తన అనుచరుల చేత "సివిశేషారెడ్డి పాతరోజులలో సైకిల్ మీద తిరిగేవాడని; ఆయన తండ్రి ఉప్పు అమ్ముకొనే వాడని ప్రత్యారోపణలు చేయించారు.

విమర్శలకు ప్రతి విమర్శ సమాధానమా?

## లోకల్‌కాల్‌కు మూడు రూపాయలా?

పోటీ మార్కెట్‌లో ఫోన్‌కాల్ రేట్లు తగ్గించాల్సిందిపోయి బిఎస్ఎన్ఎల్ అదనంగా వసూలు చేస్తున్న వైఖరి వింత గొలుపుతూంది. ఇంట్లో ఫోన్ లేని వినియోగదారుడు ఏదైనా లోకల్ పిటికి వెళ్లి ఫోన్ చేస్తే గతంలో 180 సెకండ్లకు ఒక కాల్‌గా లెక్కించేవారు. గుట్టుచప్పుడు కాకుండా ఈ నిడివిని 90 సెకండ్లకు కుదించడంతో లోకల్ కాల్ చేయను సామాన్యుడు మూడు రూపాయలు వెచ్చించాల్సి వస్తుంది. అదే ఇంట్లో ఫోన్ వున్నవారికి, ఎస్టీడీ బూత్ నుంచి ఫోన్ చేసే వారికి మాత్రం 180 సెకండ్ల నిడివిని ఒక లోకల్ కాల్‌గానే పరిగణిస్తున్నారు. ప్రజలు ఎక్కువగా వినియోగించే లోకల్ పబ్లిక్ టెలిఫోన్‌కు కాల్ సమయపు నిడివి తగ్గించడం బాధాకరం. ఈ నిర్ణయాన్ని బిఎస్ఎన్ఎల్ పునఃపరిశీలించాలి.


# శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారి దేవస్థానం

దుర్గామిట్ట, నెల్లూరు - 4. ఫోన్ : 2322016



## శ్రీదేవి శరన్నవరాత్రోత్సవ సమాహ్వానము

(27.9.2003తేది నుండి 5.10.2003తేది వరకు)

**మహాభిషేకము :** ప్రతి సం. ఒక్కసారి మాత్రమే విజయదశమి పర్వ దినమున ఉ.4 గం.లకు శ్రీ అమ్మవారికి మహాభిషేకము జరుపబడును. పై మహాభిషేకము నందు పాల్గొనదలచిన భక్తులు రూ.150/-లు చెల్లించి పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి తరించ ప్రార్థన.

**శ్రీ అమ్మవారికి మ్రొక్కుబడులుగా వచ్చిన చీరలు, రవికలు**

27.9.2003 తేది నుండి 5.10.2003తేది వరకు ప్రతిరోజు ఉ.9.00 గం.ల నుండి రాత్రి 10.00 గం.ల వరకు దేవస్థానము నందు బహిరంగ వేలములో విక్రయించబడును.

## ఉత్సవ కార్యక్రమాలు

27.9.2003 ఆశ్వయుజ శుద్ధపాడ్యమి సోమవారం ఉ॥గం॥5-05 నుండి 5-09లోగా కలశ స్థాపన దేవస్థానం వారి ఆధ్వర్యమున నిర్వహించబడును.

| తేది/వారము | తిథి | అలంకారము | ఉభయకర్తలు |
|---|---|---|---|
| 27.9.2003 శనివారం | శుద్ధ పాడ్యమి ఉదయం | శ్రీ చండీ అలంకారం | శ్రీ రావిపాటి వెంకటేశ్వరరావు గారు శ్రీమతి శాంతమ్మ గారు, పోస్టల్‌కాలని, నెల్లూరు. |
| | సాయంత్రం | శ్రీ భవానీ అలంకారం | శ్రీ మాగుంట సోదరులు, నెల్లూరు. |
| 28.9.2003 ఆదివారం | శుద్ధ తదియ | శ్రీ గాయత్రీ అలంకారం | శ్రీ అనపల్లి అశోక్ కుమార్‌రెడ్డి గారు కోవూరు. |
| 29.9.2003 సోమవారం | శుద్ధ చవితి | శ్రీ అన్నపూర్ణా అలంకారం | శ్రీమతి దేవిరెడ్డి శైలజమ్మ గారు చెన్నై. |
| 30.9.2003 మంగళవారం | శుద్ధ పంచమి | శ్రీ గజలక్ష్మీ అలంకారం | శ్రీ పొట్టిపాటి ఓబులరెడ్డి గారు ఛైర్మన్ & ఎం.డి., నిప్కో, నెల్లూరు. |
| 1.10.2003 బుధవారం | శుద్ధ షష్ఠి | శ్రీ కాళికా అలంకారం | శ్రీ చెన్నారెడ్డి సతీష్‌కుమార్ రెడ్డి గారు ఇండికేర్ మెడికల్స్, నెల్లూరు |
| 2.10.2003 గురువారం | శుద్ధ సప్తమి | శ్రీ సరస్వతీ అలంకారం | శ్రీ బి.మధుసూదన్‌రెడ్డి గారు శ్రీమతి బి.రజనిగారు, అమెరికా. |
| 3.10.2003 శుక్రవారం | శుద్ధ అష్టమి (దుర్గాష్టమి) | శ్రీ దుర్గా అలంకారం | శ్రీ ఆర్.వెంకట్రామానాయుడు గారు శ్రీమతి సులోచనమ్మ గారు, నెల్లూరు. |
| 4.10.2003 శనివారం | శుద్ధ నవమి (మహర్నవమి) | శ్రీ మహిషాసురమర్దని అలంకారం ఉ॥10-50 నుండి 10-54 పూర్ణాహుతి రాత్రి సువాసినీపూజ కలశ ఉద్వాసన 10.05 - 10.09లోగా | కీ॥శే॥ ఆనం అమ్మన్నమ్మ గారి జ్ఞాపకార్థం ఆనం గోపాలకృష్ణారెడ్డి గారు, హైదరాబాద్. |
| 5.10.2003 ఆదివారం | శుద్ధ దశమి (విజయ దశమి) | శ్రీ రాజరాజేశ్వరీ అలంకారం శమీపూజ, పారువేట, నగరోత్సవం | శ్రీ బిక్కా కోదండరామిరెడ్డి గారు శ్రీమతి సులోచనమ్మ గారు, నెల్లూరు. |

సదా అమ్మవారి సేవలో... భవదీయులు

రత్నం జయరామ్
ధర్మకర్తల మండలి అధ్యక్షులు

యం.సుబ్రహ్మణ్యంరాజు
సహాయ కమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి


## అభాగ్యురాలిని పిచ్చాసుపత్రికి పంపారు

గతవారం నెల్లూరు మునిసిపల్ ఆఫీసు సమీపంలోని మనుమసిద్ధి నగర్ వద్ద అత్యాచారానికి గురైన మతిస్థిమితం లేని యువతిని విశాఖ పట్నంలోని పిచ్చాసుపత్రికి పంపారు. చికిత్స నిమిత్తం నెల్లూరు పెద్దాసుపత్రిలో చేర్చిన ఈ యువతి ఎవరికీ చెప్పకుండా అక్కడ నుంచి వచ్చేయడంతో పోలీసులు ఈ విషయాన్ని న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన, ఈ అభాగ్యురాలిని పోలీస్ ఎస్కార్ట్‌లో విశాఖపట్నం పిచ్చాసుపత్రిలో వదిలి రమ్మని ఆదేశించారు.

ఈ యువతిపై పాశవికంగా అత్యాచారం చేసిన యువకులను, పోలీసులు ఇంతవరకు గుర్తించలేకపోయారు.

## మీట్‌ది ఎస్పీ కార్యక్రమం

ప్రజలు ఎదుర్కొంటున్న పోలీస్ సంబంధ సమస్యల పరిష్కారానికి 'మీట్‌దిఎస్పీ' పేరిట ప్రారంభించిన కార్యక్రమం 20తేది నెల్లూరు ఫోర్త్‌టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద జరుగుతుంది. ఎస్పీ రాజేంద్రనాథ్ రెడ్డి తక్షణం ప్రజల సమస్యలను పరిష్కరించే ఈ కార్యక్రమంలో పాల్గొనమంటున్నారు టౌన్ డిఎస్పీ నరసింహారెడ్డి.

## పోటా ప్రయోగించిన రచయితకు బెయిల్

పోటా చట్టం ప్రయోగించి అరెస్ట్ చేయడంతో గత ఏడాదిగా నెల్లూరు సెంట్రల్ జైలులో వున్న విప్లవ రచయిత అరవింద్ (రివేరా) కు హైకోర్ట్ బెయిల్ మంజూరు చేసింది. పీపుల్స్ వార్ నక్సలైట్లతో సంబంధాలున్నాయని రాష్ట్రంలో తొలిసారి పోటా చట్టం క్రింద ప్రకాశం జిల్లా పోలీసులు, అరవింద్‌ను అరెస్ట్ చేశారు.

## నెల్లూరులో సిరామిక్ దంతాల తయారీ

నెల్లూరు పొగతోటలోని డిఎన్ఆర్ అడ్వాన్స్‌డ్ డెంటల్ ఆసుపత్రి నిర్వాహకుడు, డెంటల్ ప్రోస్థటిక్ ఇంప్లాంట్ స్పెషలిస్ట్ డాక్టర్ డి.నారాయణరెడ్డి సిరామిక్ దంతాల తయారీ ల్యాబ్ పెట్టారు. పెద్ద నగరాల్లో మాత్రమే ఈ దంతాల తయారీ ల్యాబ్స్ వున్నాయి. దంతాల తయారీకి కావాల్సిన పరికరాలు, సామగ్రినంతా జర్మనీ నుంచి దిగుమతి చేసుకొన్నారు. దంతాలు లేనివారు వెనువెంటనే ఇక్కడకు వెళ్లిసిరామిక్ దంతాలు కట్టించుకోవచ్చు. సహజదంతాలకు వీటికి తేడానే వుండదు. శాశ్వత దంతాల్లా చిరకాలం ఈ దంతాలు మన్నుతాయి. నెల్లూరీయులకు సరికొత్త సౌకర్యాన్ని అందుబాటులో తెచ్చిన డాక్టర్ నారాయణరెడ్డి అభినందనీయుడు.

## పట్టణంలో గాడాంధకారం

నెల్లూరు పట్టణంలో చాలా చోట్ల వీధిలైట్లు వెలగక గాడాంధకారం అలముకొని వుంది. రాజరాజేశ్వరి గుడి నుంచి పద్మావతి సెంటర్ వరకు వీధిలైట్లు వెలగడం లేదు. వెంగళరావు నగర్, బాలాజీ నగర్, రాంనగర్, ఎస్బి బంగ్లా ప్రాంతాల్లో కాలిపోయిన వీధిలైట్లను మునిసిపాలిటీ నెలల తరబడి మార్చడం లేదు. దీనివల్ల ఈ ప్రాంతాల్లో చిల్లర దొంగతనాలు ఎక్కువయ్యాయి. ప్రజల కనీసవసరాలైన మంచినీటి సరఫరా, వీధిలైట్లు, పారిశుధ్య పనులు చేపట్టలేని మొండమోపి మునిసిపాలిటీకి పాలక, అధికార వర్గాలు వుండి లాభం?

## రాజరాజేశ్వరమ్మ శరన్నవరాత్రోత్సవాలు

నెల్లూరు దర్గామిట్టలోని రాజరాజేశ్వరమ్మ దేవస్థానంలో శరన్నవరాత్రోత్సవాలు ఈ నెల 27తేది నుంచి అక్టోబర్ 5తేది వరకు జరుగుతాయి. 27తేది చండి అలంకారం, 29తేది గాయత్రి అలంకారం, 30తేది శుద్ధ పంచమి, 1తేది కాళికా, 2తేది సరస్వతి, 3తేది దుర్గా, 4తేది మహిషాసుర మర్దని, 5తేది రాజరాజేశ్వరి అలంకరణ చేస్తారు. ప్రత్యేక విద్యుత్‌దీప, పుష్పాలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఈ సందర్భంగా ఏర్పాటు చేశామంటున్నారు దేవస్థానం సహాయ కమీషనర్ ఎం.సుబ్రహ్మణ్యంరాజు.

## ఇంటర్నేషనల్ మనీ ట్రాన్స్‌ఫర్ సర్వీస్

నెల్లూరు పెద్ద పోస్టాఫీసుతోపాటు, జిల్లాలోని ముఖ్య పోస్టాఫీసుల్లో ఇంటర్నేషనల్ మనీ ట్రాన్స్‌ఫర్ సర్వీసు సౌకర్యం కల్పించారు. విదేశాల నుంచి తమ కుటుంబాలు, బంధుమిత్రులకు ఈ సౌకర్యం వినియోగించుకొని పంపే డబ్బు నిమిషాల్లో చేతికందుతుంది. ఈ సౌకర్యాన్ని లోటుపాట్లు లేకుండా నడపడం పోస్టల్ ఎస్పీ బాధ్యత.

## దయాకర్ రెడ్డికి మార్కెటింగ్ కమిటీ

వాకాడు మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్‌గా పెనుబోలు దయాకర్ రెడ్డి నియమితులయ్యారు. 21తేది కోట గ్రామంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పదవీ బాధ్యతలు స్వీకరిస్తారు. జిల్లా తెలుగు దేశం పార్టీ కన్వీనర్ ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, గూడూరు ఎమ్మెల్యే బల్లి దుర్గాప్రసాద్ ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరవుతారు.

## రహీం తల్లి మరణం

జమీన్‌రైతు సహాయ సంపాదకుడు, వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ నాయకుడు అల్లూరు రహీం తల్లి షేక్ ఖాసిం బీబి(80) 14తేది రాత్రి అల్లూరులో హఠాత్తుగా మరణించారు. ఆమెకు రహీం ఒక్కడే దత్త పుత్రుడు. అల్లూరులో గత 45 ఏళ్లుగా వస్త్ర వ్యాపారం చేస్తున్న షేక్ మహబూబ్ సాహెబ్ సతీమణి ఆమె.

వారి కుటుంబానికి మా సానుభూతి.


**జమీన్‌రైతు**

వెంకటరమణ నిలాస్ మిద్దెపై, పొగతోట, నెల్లూరు. ఫోన్: 2327354

**చందా**

సంవత్సరానికి రూ.150లు

విదేశాలకు రూ.850లు

చందా ఎం.ఓ/డి.డి. ద్వారా మాత్రమే పంపండి.

చెక్కులు స్వీకరించబడవు.

# శిశుపాలుడి వధ

మొదటి పేజీ తరువాయి

ప్రమేయం వుందని తెలుసు. కాని తెలియనట్లే వుండిపోవడం తప్పు! కృష్ణాయాదవ్ మీద రౌడీషీటు తొలగించడానికి పోలీసధికార్లతో ప్రత్యేక సమావేశం పెట్టినప్పుడు - ఆ కేసుల పరంపరలో ఈ స్కాం భాగస్వామ్యం గురించి సైతం తెలిసి తీరుతుంది. కాని పట్టించుకోకుండా వదిలేయడం తప్పు! ఎప్పటికైనా ఈ దోపిడీ బయటకు వచ్చి తీరుతుందని తెలుసు; అందువల్లే దీనిపై సిబిఐ దర్యాప్తు జరపమని తానే స్వయంగా కేంద్రానికి ఉత్తుత్తి జాబు వ్రాశాడు. కాని తన పోలీసులు ఎటువంటి దర్యాప్తు జరపకుండా ఫైలు బల్ల క్రింద త్రోసేసి నిద్రపోతున్నా - పట్టించుకోలేదు. అది చాలా పెద్ద తప్పు! నకిలీ స్టాంపులు విచ్చల విడిగా చలామణిలోకి వస్తున్నాయని తెలిసిన తర్వాత కూడా వాటిని నిలువరించడానికి కనీసపాటి ప్రయత్నం చేయక పోవడం క్షమించరాని తప్పు. స్టాంపుల సూత్రధారి కరీంలాలా అనబడే తెల్గీ కర్ణాటకలో అరెస్ట్ అయినా; ఆ కేసు మహారాష్ట్ర పోలీసులలో భూకంపం సృష్టిస్తున్నా- మన జోలికి ఎవరూ రారులే అనే మొండి ధైర్యంతో నిర్లక్ష్యం చేయడం ఒక తప్పు. కృష్ణాయాదవ్‌ను అరెస్ట్ చేయగానే పూర్వపరాలు విచారించకుండా తన హోం మంత్రి, తన డిజిపిల చేత - ఈ కేసులో ఇంకెవ్వరూ లేరు, ఇంకెవ్వరూ అరెస్ట్ కారు అని స్టేట్‌మెంట్‌లు ఇప్పించడం తప్పు! కృష్ణాయాదవ్‌ను పార్టీనుంచి వెలివేయగానే - ప్రజలంతా చెవుల్లో పువ్వులు పెట్టుకొని; అబ్బా చంద్రబాబు ఎంతటి నిష్కల్మష్కుడు; నేరం చేసిన వాడిని వదలి పెట్టనే పెట్టడు - అని నమ్ముతారని; నమ్మి తనను కీర్తిస్తారని భ్రమ పడడం తప్పు. నీ ఏలుబడిలో ఏమిటయ్యా ఈ దగాలు, మోసాలు అని పత్రికల వారు అడిగితే - కర్ణాటక, మహారాష్ట్రలలో ఇంతకంటే పెద్ద నేరాలున్నాయి కదా అని వెర్రికేకలు పెట్టడం - సవరించుకోవడానికి వీలు లేని తప్పు.

ఇన్ని తప్పులు చేసిన తర్వాత, ఇవన్నీ ప్రజలలో చర్చకు వచ్చిన తర్వాత అయినా కలదెలుసు కొన్నాడా అంటే -అదీ లేదు. ఈ రోజుకీ సిబిసిఐడి పోలీసులు ఆ కేసును ఎందుకు తొక్కి పెట్టారో చెప్పడం లేదు; తొక్కి పెట్టిన వారిపై చర్యకు సిద్ధ పడడం లేదు; ఇక నుంచైనా కేసును దర్యాప్తు జరిపించడానికి ప్రయత్నించడం లేదు. కృష్ణాయాదవ్ వంటి వారిపై ఈనాటికీ ఎఫ్ఐఆర్ దాఖలు చేసే ప్రయత్నం లేదు. తన మోచేతి క్రింద నీళ్ల త్రాగుతూ, తన మాటలను శిలా శాసనాలుగా స్వీకరించే వెన్నెముక లేని తన స్వంత పోలీసాఫీసర్లతో తూతూ మంత్రపు విచారణకు ప్రయత్నిస్తున్నాడు. కేసు తొక్కి పెట్టిన సిఐ, ఎస్ఐ స్థాయి అధికార్లను బదలీ చేసి, అదే పెద్ద శిక్షగా చిత్రించ చూస్తున్నాడు. మహారాష్ట్ర పోలీసులు తన నేతల జోలికి మరి రాకుండా జాగ్రత్త పడుతున్నాడు. తప్పులను సమర్థించుకోవడానికి, కప్పిపెట్టడానికి ముఖ్యమంత్రి చేసే ప్రతి ప్రయత్నం అందుకోసం వేసే ప్రతి అడుగు- వికటిస్తున్నది. కృష్ణాయాదవ్‌తో పాటు సాక్షాత్తు చంద్రబాబును, ఆయన వెంట మొత్తం తెలుగుదేశం పార్టీని ఈ స్కాం ఊబిలోకి దించేస్తున్నది; ముంచేస్తున్నది.

ఎంతో నీతిమంతులు అని తాము నమ్మిన రాజకీయ నేతలపై అవినీతి ఆరోపణల బురద పడితే- జనం ఎంత అసహ్యించు కొంటారో, ఎంతగా నిరాశా పహాతులై స్పందిస్తారో - భోఫోర్స్ విషయంలోనే నిరూపితమైంది. కేవలం 60కోట్ల రూపాయల కమీషన్ అరగించారన్న అనుమానంతో జనహృదయ రంజకంగా, మిస్టర్ క్లీన్‌గా భాసించిన రాజీవ్‌గాంధీని ఆయన ప్రభుత్వాన్ని శంకరగిరి మాన్యాలు పట్టించారు ప్రజలు. స్టాంపుల స్కాం - 32వేల కోట్ల రూపాయల కుంభకోణం. తన మంత్రులు, అధికారులు, పార్టీనేతలు దానిలో ఎంత గడ్డి కరచినా ప్రజలు తననేమి చేయరు, తను సృష్టించే మాయలోనే వుండిపోతారు అనుకోవడం చంద్రబాబు అజ్ఞానం.

ఇప్పటికైనా ఆయన ఆ తెలివి తక్కువ తనం నుంచి బయట పడకపోవడం మరీ ఆశ్చర్యకరం. ఎంత సేపటికీ ఈ కేసును తక్కువ చేసి చూపడానికి ఇతర రాష్ట్రాలలో ఇంతకంటే పెద్ద నేరాలు జరిగాయని చెప్పడానికి తన పార్టీలో మరెవ్వరికీ దీనితో సంబంధం లేదని నమ్మించడానికి ప్రయత్నిస్తున్నాడే తప్ప - దోషులను గుర్తించి, కేసులు పెట్టే ప్రయత్నమే చేయడం లేదు చంద్రబాబు. ఇందులో చాలా మంది పోలీసు అధికార్ల హస్తం వుందని వార్తలు వస్తున్నాయి ; తెల్గీ కంప్యూటర్‌లో పెద్ద జాబితా బయట పడింది; మరికొంత మంది నిందితులు కూడా వున్నారని మహారాష్ట్ర పోలీసులు సూచనప్రాయంగా చెప్తున్నారు. కాని చంద్రబాబు మాత్రం కదలడం లేదు.

ఫలితం - ప్రజలలో పెల్లుబుకుతున్న అసంతృప్తి, ఆగ్రహం! రాష్ట్రంలో ఏ మారుమూల పల్లెకు వెళ్లినా; నగరంలో ఏ కూడలి ప్రదేశంలో నిలబడినా స్టాంపుల స్కాంపైనే చర్చ జరుగుతున్నది. జనం ప్రభుత్వాన్ని ఈసడించుకొంటున్నారు. శాపనార్థాలు పెడుతున్నారు. తెలుగుదేశం నేతలు ప్రతి ఒక్కరినీ సందేహదృక్కులతో చూస్తున్నారు. చులకనగా మాట్లాడుతున్నారు. ఏ తప్పుచేయని వాడు కూడా నిందలు పడక తప్పడం లేదు.

కరెంట్ ఛార్జీలు, మద్యనిషేధం, ప్రపంచ బ్యాంకు అప్పులు, హైటెక్ అబద్ధపు ప్రచారాలు, జన్మభూమి దగా, పనికి ఆహారం స్కామ్, విద్యుత్ ప్రాజెక్టు కుంభకోణాలు వంటి అసంఖ్యాక తప్పులను క్షమించిన ఆంధ్ర ప్రజానీకం - ఈ నేరాన్ని మన్నించే సూచన కన్పించడం లేదు. నూరు తప్పుల తర్వాత శిశుపాలునికి పట్టిన దుర్గతే చంద్రబాబుకు ఖాయమయ్యేట్లుంది పరిస్థితి.

## దారిదోపిడీ

5వ పేజీ తరువాయి

చేయించుకోండి. అది కూడా నేనే చెప్పాలా? అని సలహా ఇచ్చినట్లు తెలిసింది. ఎమ్మెల్యే సలహాకు ఆయన అనుయాయులు ఖంగుతిన్నారు ఎమ్మెల్యేనే లంచమివ్వమని చెప్పడమేమిటం టున్నారు.


...అశ్రునివాళి



మా గుండె గుడిలో
నిరంతరం వెలిగే జ్యోతి
మా మనోమందిరాలలో
నిత్యపూజలందుకొనే అమృత మూర్తి
మా సోదరి

**శ్రీమతి వల్లూరు వెంకట రమణమ్మ**

8.9.2003 సోమవారం స్వర్గస్తులయ్యారు.

24.9.2003 బుధవారం తోటపల్లిగూడూరు మండంలోని కోడూరులో కర్మక్రతువులు జరుగునని తెలియజేయడమైనది.


... మోపూరు పెంచలయ్య
మోపూరు మోహన్ కుమార్



# నేతలకు స్వాగతం!
# కార్యకర్తలకు సుస్వాగతం



శ్రీమతి సోనియా గాంధీ



శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి



శ్రీ డి.శ్రీనివాస్, పి.సి.సి. అధ్యక్షులు

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, కుంభకోణాలు, బూటకపు హామీలపై కాంగ్రెస్ పూరించిన సమరశంఖం

**"జన జాగరణ ఉద్యమం"**

నెల్లూరులో 19వ తేది శుక్రవారం ప్రతిష్ఠాత్మకంగా జరుగనున్న కాంగ్రెస్ పార్టీ జనజాగరణ ఉద్యమానికి హాజరవుతున్న

పి.సి.సి. అధ్యక్షులు **శ్రీ డి. శ్రీనివాస్**

మాజీ ముఖ్యమంత్రి **శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గార్లకు**

స్వాగతం - సుస్వాగతం

కార్యక్రమం : ఉ 9గం॥లకు జిల్లా ఇందిరా కాంగ్రెస్ కార్యాలయం నుంచి ప్రదర్శన అనంతరం సుబేదారుపేట ఏనుగ పట్టాభిరామిరెడ్డి విగ్రహం వద్ద బహిరంగ సభ.

**కాంగ్రెస్ కార్యకర్తలారా ! కలసిరండి ! కదలిరండి !!**

**... నెల్లూరు పట్టణ కాంగ్రెస్ కమిటీ**

# వంకర పళ్లకు ఫిక్స్‌డ్ క్లిప్పులు

ఎం.విజయలక్ష్మి గూడూరు

* *మా పాపకు 14ఏళ్లు. పై దవడ క్రింది దవడ ముందు దంతాలు ఒకదానిపై ఒకటి వంకరగా వచ్చి వున్నాయి. వీటినెలా సరిచేస్తారు?*

దవడ పరిమాణం చిన్నదిగా వుండి అన్నీ దంతాలు ఇమిడేందుకు అవకాశం లేనప్పుడు దంతాలు ఒక దానిపై ఒకటి రావడం లేక కొన్ని దంతాలు పూర్తిగా రాకుండా అంధ వికారంగా తయారవుతాయి. వంశపారంపర్యంగా ఇది కొనసాగుతుంది. పాల దంతాలు తొందరగా తొలగించడం వల్ల కూడా శాశ్వత దంతాలు ఒకదానిపై ఒకటి వస్తాయి. ఈ విధమైన దంతాలను ఫిక్స్‌డ్ క్లిప్పులు వాడి సరిచేసుకోవచ్చు. ఈ ప్రక్రియలో పైదవడ, క్రింది దవడ ముందు Bracket అనే పదార్థం అంటిస్తారు. దవడ దంతాల సహాయంతో సన్నని తీగతో అన్ని దంతాలను కలుపుతారు. ముందు, వెనుకవైపు దంతాలను కలిపే తీగ దంతాలు చక్కని వరుసలో అమరేందుకు సహకరిస్తాయి.



డా॥ డి.నారాయణరెడ్డి M.D.S. (Osm)
డెంటల్ ప్రోస్థటిక్ & ఇంప్లాంట్ స్పెషలిస్టు
డిఎన్ఆర్ అడ్వాన్స్‌డ్ డెంటల్ హాస్పిటల్
పొగతోట, నెల్లూరు. ఫోన్ 2301346

చక్కని పలు వరుస కల్పించేందుకు సాధారణంగా దవడ పక్క దంతంలో చిన్నదిగా వున్న దంతాన్ని రెండువైపుల తొలగించడం ద్వారా దంతాలకు అవసరమైన స్థలం కల్పించవచ్చు.

సక్రమంగాలేని పలువరుసను సరిచేసేందుకు శస్త్ర చికిత్స అవసరం లేదు. శస్త్ర చికిత్స కేవలం దవడల పరిమాణం హెచ్చు తగ్గులను సరిచేసేందుకు మాత్రమే ఉపయోగపడుతుంది. రోజు తీసిపెట్టుకొనే క్లిప్పుల ద్వారా పలువరు సను సరిచేయలేం. ఫిక్స్‌డ్ క్లిప్పుల ద్వారా క్రమబద్ధీకరించిన పలు వరుసను ఫిక్స్‌డ్ క్లిప్పులు తొలగించిన తర్వాత రోజు తీసిపెట్టుకొనే క్లిప్పులు కొన్ని నెలలు వాడాల్సి వస్తుంది.

ఎల్.శ్రీప్రియ గూడూరు

* *నాకు పై దంతాల మధ్య చిన్న దంతం వచ్చి వుంది. దీన్ని ఏ విధంగా సరిదిద్దుకోవాలి?*

చాలా అరుదుగా పై దవడ పళ్ల మధ్య చిన్న పన్ను ఏర్పడుతుంది. దీన్నే మీసియోడెన్స్ అంటారు. ఈ విధమైన పన్ను రావడంవల్ల పలు వరుస అందాన్ని కోల్పోతుంది. ఈ దంతాన్ని తొలగించి ఫిక్స్‌డ్ క్లిప్పుల ద్వారా మధ్యలో ఏర్పడిన ఖాళీని భర్తీ చేసి పలువరుసను అందంగా తీర్చిదిద్దవచ్చు.

# బొల్లికి మంచి చికిత్స వుంది

జి. పరమేశ్వరి గూడూరు

* *నా వయస్సు 32 ఏళ్లు. నేను బొల్లి వ్యాధితో బాధపడుతున్నాను. బొల్లి వ్యాధి ఎందువల్ల వస్తుంది. దీనికి చికిత్స వుందా?*

బొల్లి వ్యాధి ఎందుకు వస్తుందో వైద్యపరంగా ఖచ్చితంగా నిర్ధారణ కానప్పటికీ, ఇది వంశపారంపర్యంగా కానీ, ఆటో ఇమ్యునిటీ వల్ల కానీ, విటమిన్ లోపం వల్ల గానీ ఈ వ్యాధి సంక్రమించే అవకాశం వుంది. మానసిక ఒత్తిడి వల్ల ఈ వ్యాధి ఎక్కువయ్యే అవకాశం వుంది. ఈ వ్యాధిలో చర్మానికి రంగునిచ్చే మెలనోసైట్స్ మృత కణాలుగా మారడం వల్ల ఒంటిమీది తెల్ల మచ్చలు వస్తాయి. ఈ వ్యాధిని ఫోటో కీమోథెరఫీ ద్వారా చాలా వరకు తగ్గించవచ్చు. అనగా సోరలిన్ మాత్రలు మింగి రెండు గంటలు తర్వాత అల్ట్రావయొలెట్ -ఎ వేవ్స్‌కి ఎక్స్‌పోజ్ చేయడమే ఈ చికిత్సా విధానం. దీనితో బాటు స్టెరాయిడ్ క్రీమ్ పూతగా వాడి, మల్టీవిటమిన్ మాత్రలు వేసుకుంటే మంచిది. మందుల ద్వారా తగ్గని కేసుల్లో ఇనాక్టివ్ స్టేజిలో వున్న బొల్లి మచ్చలను పంచ్‌గ్రాఫ్టింగ్ ద్వారా పూర్తిగా తగ్గించవచ్చు. బొల్లి అంటువ్యాధి కాదు. నిర్లక్ష్యం చేయకుండా ఈ వ్యాధి ప్రారంభ దశలోనే డాక్టర్‌ను సంప్రదించి సలహాలు పొందాలి.



డా॥ ఎ. సుమలతారెడ్డి M.D. (Skin)
చర్మవ్యాధి నిపుణులు
మూడుహోళ్లవీధి, పొగతోట,నెల్లూరు.
ఫోన్స్: 2302232(క్లి), 2314797 (ఇ)

ఎమ్. వాసు ఉదయగిరి

* *నా భార్యకు25 ఏళ్లు. ఆమెకు సోరియాసిస్ వుంది. ఈ వ్యాధి ఎవరికైనా అంటుకుంటుందా? మా పిల్లలకేమైనా వస్తుందా? తెలియ చెప్పగలరు ?*

సోరియాసిస్ అంటువ్యాధి కాదు. ఇది శారీరక సాన్నిహిత్యం వల్ల ఒకరి నుంచి ఒకరికి సంక్రమించదు. సోరి యాసిస్ వంశపారంపర్యంగా వచ్చే అవకాశాలు కొంతవరకు ఉన్నాయి. ఈ వ్యాధికి దీర్ఘకాలిక చికిత్స అవసరం. కొన్ని ప్రత్యేక మందుల ద్వారా ఈ వ్యాధిని చాలా వరకు తగ్గించవచ్చు.

## సూపర్ స్పెషలిస్టులతో ఆరోగ్య సలహాలు

పాఠకుల ఆరోగ్యపరమైన సందేహాలకు సంబంధిత సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల చేత సమాచారం అందించడం కోసమే ఈ శీర్షిక; మీ సందేహాలు, ప్రశ్నలు

ఆరోగ్య దీపిక
జమీన్‌రైతు
వెంకటరమణ విలాస్ బిల్డింగ్స్‌పైన,
పొగతోట, నెల్లూరు - 524 001
ఫోన్ 2327364

చిరునామాకు పంపండి!

# ఎరుపెక్కే కంటికి ఎన్నో కారణాలు

ఎం. రవీంద్ర గూడూరు

* కన్ను ఎర్రగా ఉంటే Conjunctivitis సమస్యేనా?

ఎర్రగా ఉన్న ప్రతి కన్ను Conjunctivitis కాదు. అయితే కన్ను ఎర్రబడడానికి Conjunctivitis ఒక ముఖ్య కారణం. అలాగే Corneal Ulcer, Irido cyclitis, Angle Closer Glaucoma, Trauma వల్ల కూడా కన్ను ఎర్రబడే అవకాశం వుంది. అయితే ఈ Conjunc-ivitis అనేది చాలా సార్లు Virus వల్ల వస్తుంది. కన్ను ఎర్రగా ఉండడం నీరు కారడం కన్ను పుసులు కట్టడం, రెప్పలు వాయడం, కరకరలాడడం వంటి లక్షణాలు ఉంటాయి. ఇది సాధారణంగా ఒక వారం లోగా తగ్గిపోతుంది. అయితే ఇది అంటు వ్యాధి. ఈ వ్యాధి ఉన్నవారు వారు వాడే టవల్, సోప్‌లను ఇతరులు వాడకుండా చూడాలి. ఒక రెండు రోజుల పాటు జనసమర్థం ఉన్న ప్రాంతాలలో తిరగకుండా ఉండడం మంచిది. ఈ Conjunctivitis Allergy వల్ల కూడా వస్తుంది. దీన్ని Spring Catarrah అంటారు. ఇది చాలా సార్లు పిల్లల్లో వస్తుంది. కన్ను ఎర్రబడడం, తీవ్రమైన దురద, నీరు కారడం కళ్లలో తీగ వంటి పుసులు కట్టడం ఈ వ్యాధి లక్షణాలు. ఇది సీజనల్‌గా వస్తుంది. దీనిని డాక్టర్ పర్యవేక్షణలో స్టెరాయిడ్ డ్రాప్స్ వాడడం ద్వారా తగ్గించవచ్చు.

ఇరిడో సైక్లిటిస్ అనేది ఎర్రబడ్డ కన్నుకు మరో ముఖ్యకారణం. దీనిలో కన్ను ఎర్రబడడం, చూపు మసకబారడం, కన్ను నొప్పి పుట్టడం అనే లక్షణాలు ఉంటాయి. ఇది అనేక రకాల కారణాల వల్ల వస్తుంది. ఇది చాలా సార్లు వచ్చే అవకాశం ఉంది. అయితే డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడుకోవలసి ఉంటుంది.



డా॥ శ్రీమతి పి.భారతి
D.O (Madurai)., F.A.M.S (CBE)., F.P.M.S
కంటివైద్య నిపుణులు
మాథరన్ ఐ హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్, పొగతోట
నెల్లూరు. ఫోన్ 2324868, 2306015

అలాగే యాంగిల్ క్లోజర్ గ్లుకోమాలో కన్ను ఉన్నట్టుండి ఎర్రబడుతుంది. అలాగే తీవ్రమైన నొప్పి, చూపు మసకబారడం వంటి లక్షణాలు ఉంటాయి. దీనికి కంటి డాక్టర్ దగ్గర అత్యవసర చికిత్స అవసరమవుతుంది. యాగ్ లేజర్‌తో పెరిఫెరల్ ఇరిడోటమి చేయడం ద్వారా ఈ గ్లూకోమా పోటు రాకుండా నిరోధించవచ్చు. ఇలా ఎర్రబడ్డ కన్నుకు అనేక కారణాలు వున్నాయి.

# అనుమానపు వ్యాధికి చికిత్స

పి. కళ్యాణి నెల్లూరు

* *నేను చేసిన పనులనే పదేపదే చేస్తుంటాను. రాత్రి నిద్ర పోయేటప్పుడు తలుపుకు గొళ్ళెం పెట్టనా లేదా అని ప్రతి పది నిమిషాలకు వెళ్లి చెక్ చేసుకుని వస్తుంటాను. ఇది ఏమైనా మానసిక వ్యాధా?*

మీకున్న వ్యాధిని అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (OCD) అంటారు.



డా॥ పి.ఎస్.చక్రవర్తి M.B.B.S.,DPM.,M.Sc(Psy)
న్యూరోసైకియాట్రిస్ట్ బొల్లినేని హాస్పిటల్స్
నెల్లూరు. ఫోన్స్ 2312777
2315835,సెల్.94402 16583

ఈ వ్యాధి లక్షణాలు ఈ విధంగా వుంటాయి. ఒకే ఆలోచన పదే పదే తమకు ఇష్టంలేక పోయినా మనస్సులోకి రావడం, ఆ ఆలోచనని తప్పించు కోవడానికి దానిని ఆచరించడం జరుగుతుంది. ఉదాహరణకు బట్టలకు మురికి అంటుకుంది అనే ఆలోచన మనస్సులో పదే పదే వస్తూ ఇబ్బందికి గురిచేస్తే ఆ బట్టలను వదిలి వేరే బట్టలను ధరిస్తే రిలాక్స్‌గా ఫీల్ అవుతారు. కాని వెంటనే మళ్లీ అదే ఆలోచన రావడంతో మళ్లీ ఆ బట్టలను తీసివేసి వేరే వేసుకోవడం జరుగుతుంది. ఒకటి లేదా రెండుసార్లు చేస్తే మామూలు అనుకోవచ్చు. పదే పదే అలా చేస్తే అది మానసికవ్యాధి. అలా వచ్చే ఆలోచనలను అబ్సెషన్స్ (Objessions) అంటారు. ఆ ఆలోచనలను ఆపడానికి ప్రయత్నించడాన్ని రెసిస్టెన్స్ (Resistance) అంటారు. ఆ ఆలోచను నుంచి తప్పించుకోవడానికి చేసే పనులు లేదా ప్రయత్నాలను కంపల్షన్స్ (Compulsions) అంటారు. మొత్తానికి ఈ వ్యాధిని అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్(OCD)అంటారు. ఈ వ్యాధి తల్లిదండ్రులలో ఎవరికైనా ఉన్నట్లయితే పిల్లలకు రావచ్చు. మెదడులో సెరటోనిక్ (Seratonic) అనే Neuro transmitter బ్యాలెన్స్ తప్పడం వల్ల ఇలా జరుగుతుంది. కొంత మందికి ఇది జబ్బు రూపంలో లేకపోయినా కొంచెం తక్కువ మోతాదులో ఉంటుంది. వారు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తారు. ఏదైనా పర్‌ఫెక్ట్‌గా చేయాలనుకొంటారు. దానివల్ల వారు మిగతా వారికంటే నీట్‌గా నిదానంగా పనిచేస్తారు. మంచి పేరు తెచ్చు కుంటారు. కాని చాలా వత్తిడికి గురవుతారు. అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ చాలా రకాలుగా కనిపిస్తుంది. అనుమానం, చెక్‌చేయడం, పరిశుభ్రత, చేతులు, కాళ్లు పదే పదే కడగడం, తమలో తాము మాట్లాడుకోవడం, చెంపదెబ్బలు వేసుకోవడం, తల అడ్డంగా ఊపడం (ఇవన్నీ తమకు వచ్చే ఆలోచనలకు రియాక్షన్‌గా అనుకోవచ్చు) ఈ జబ్బుకు మందులతో వైద్యం అవసరం. ఈ జబ్బుకు పరిపూర్ణమైన వైద్యం ప్రస్తుతం లభ్యం అవుతుంది.

# గుండె జబ్బులకు గుడ్‌బై చెప్పండి

యం. భాస్కరరెడ్డి నెల్లూరు

* *గుండెజబ్బులు రాకుండా ఉండాలంటే ఎటువంటి ఆహారం తీసుకోవాలి?*

ఒకప్పుడు మనదేశ ప్రజలు బైపాస్ సర్జరీ కొరకు అమెరికాకు వెళ్లేవారు. మరి నేడో అదే బైపాస్ సర్జరీ మన ఊరిలో కూడా చేస్తున్నారు. మన గుండె 100ఏళ్లు సజావుగా పని చెయ్యటానికి సృష్టికర్త చేత డిజైన్ చెయ్యబడింది. మరి ఎందుకు మధ్యలోనే ఆగిపోతుంది? దీనికి ముఖ్యకారణం మన ఆహారపు అలవాట్లకు తోడు మన జీవన విధానాలే అని చెప్పక తప్పదు. గుండె జబ్బుల నుండి వైద్యులు వారు చేసే అధునాతన పరీక్షలు, అతి ఖరీదైన చికిత్సలు మిమ్మల్ని రక్షిస్తే అసలు గుండె జబ్బులు మీకు రాకుండా మిమ్మల్ని రక్షించే ఆహారాలు కొన్ని ఉన్నాయన్న సంగతి ఎంతమందికి తెలుసు?

గుండె జబ్బులు రాకుండా ఉండాలంటే మీరు 5 'S'లకు దూరంగా ఉండండి. అవి:-1. Smoking, 2. Sugar 3. Salt 4. stress 5. sedentary life. కాని ఒక్క 'S'కు మాత్రం చేరువవ్వండి. అది Safe Sex(జీవిత భాగస్వామితోనే) దాని వలన మీకు గుండె జబ్బులు రాకుండా ఉండటమే గాకుండా ఊబకాయం కూడా రాదు. మాంసాహారంలో ఒక్క చేప తప్ప మిగతావి మానెయ్యండి. సోయా బీన్స్ గుండెకు చేటు చేసే LDL కొలస్ట్రాల్‌ను తగ్గించి, HDLకొలస్ట్రాల్‌ను పెంచుతుంది. పొట్టుతో కూడుకున్న ఆహార ధాన్యాల్ని (రాగి, గోధుమ, జొన్న, మొక్కజొన్న సజ్జ, కొర, ఓట్స్, మొదలైనవి) ఆహారంగా తీసుకోండి. గుండెను రక్షించే సాల్యుబుల్ ఫైబర్ అధికంగా ఉన్న నిమ్మ, నారింజ, కమల, దానిమ్మ, జామ, యాపిల్, బార్లి, బీన్స్ తీసుకోండి. మజ్జిగలో ఒక్క క్రొవ్వు తప్పక పాలలో ఉండే అన్ని పోషక పదార్థాలు ఉంటాయి. కాల్షియం అధికంగా ఉంటుంది. బి.పి.ని నివారిస్తుంది. రోజుకు రెండు వెల్లుల్లి రెబ్బల్ని తినండి. కొలస్ట్రాల్ తగ్గుతుంది. రక్తం గడ్డకట్టదు. గుండెకు మేలు చేసే HDL కొలస్ట్రాల్‌ను పెంచుతుంది. అర్నెల్లకొకసారి మీరు లైపిడ్ ప్రొఫైల్ (TC, HDL, LDL, TGL & VLDL) పరీక్షలు చేయించుకోండి. దీనివలన మీ రక్తంలో క్రొవ్వుశాతం ఎంత ఉన్నది తెలుసుకొనవచ్చును. ఇప్పుడు ఈ పరీక్షను మేము సేవాదృక్పథంతో కేవలం 150/-రూపాయలకే చేస్తున్నాం.



డా॥ యం.పెంచలరెడ్డి M.D. DCP
రోగనిర్ధారణ శాస్త్రవేత్త మరియు స్థూలకాయ నివారణ నిపుణులు
ఒబేసిటీ క్లినిక్ - 2000 A.D
ఇందిరాభవన్ రోడ్డు, నెల్లూరు
ఫోన్: 0861 - 2324405

# ఛాన్స్ ఇస్తే అన్నీ విప్పేస్తా

బాలీవుడ్‌లో స్థానం కోసం మోడల్ మెహక్ శతవిధాలా ప్రయత్నిస్తోంది. దక్షిణాఫ్రికాలోని జోహన్స్‌బర్గ్‌లో జరిగిన సామ్‌సంగ్ ఐఫా-03 అవార్డుల కార్యక్రమంలో సల్మాన్‌ఖాన్, అక్షయ్‌కుమార్, సైఫ్ అలీఖాన్‌లతో కలసి మెహక్ చేసిన నృత్యాలు బాలీవుడ్‌ను ఆకట్టుకొన్నాయి. మోడల్‌గా నిరూపించుకొన్న తాను బాలీవుడ్‌లోనూ హీరోయిన్‌గా రాణించాలన్నదే

## మోడల్ మెహక్

లక్ష్యమని చెబుతోంది మెహక్. అయితే, ఇక్కడ పెర్‌ఫార్మెన్స్ కంటే ఎక్స్‌పోజింగ్‌కే ప్రాధాన్యమిస్తున్నారు. పరిస్థితులకు అనుగుణంగా మనమూ మారాలి. అందుకే తాను ఎక్స్‌పోజింగ్‌కు వెనుకాడనంది. సెక్స్ సింబలనే ఇమేజ్ వచ్చినా సిగ్గుపడే ప్రసక్తే లేదని తెగేసి చెప్పింది మెహక్.

### ఆకాష్ మరోకొత్త చిత్రం 'నాయుడు యల్.యల్.బి'

సంవత్సరం గ్యాప్ తర్వాత ఆకాష్ 'నాయుడు యల్.యల్.బి.'గా ముందుకొస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా డాడీ చిత్రంలో చిరంజీవి సరసన నటించిన అషిమా భల్లా నటిస్తున్నారు. ఈ చిత్ర దర్శకుడిగా తమిళ దర్శకుడు విక్రమన్ వద్ద పని చేసిన నంది తెలుగు చిత్ర సీమకు పరిచయమవుతున్నారు. ఈ చిత్రంలో మరో ముఖ్యపాత్రలో సుకన్య నటిస్తుంది. ఈ చిత్రానికి సంగీతం ఎస్.ఎ.రాజ్‌కుమార్ అందిస్తుండగా ఇంకా ఈ చిత్రంలో గాయత్రి రఘురాం, మనోజ్.కె.జయన్ నటిస్తున్నారు.

# ఎవరు నేను? రెడీగా ఉంది

కృష్ణ హీరోగా సీనియర్ దర్శకుడు భీమేశ్వరరావు మంజులూరి స్వీయ దర్శకత్వంలో 'ఎవరు నేను; చిత్రాన్ని రూపొందిస్తున్నారు. బి.ఆర్.మాస్ మీడియా పతాకంపై నిర్మితమవుతున్న ఈ సినిమా టాకీ పార్ట్ ఎనభై శాతం పూర్తయ్యింది. ఈ సందర్భరంగా దర్శక, నిర్మాత భీమేశ్వరరావు మాట్లాడుతూ 'వయసులోన నేను చిన్నదాన్ని, రంతా దోస్తులు ఉన్నదాన్ని' అనే పాటను పద్మాలయ స్టూడియోస్‌లో ఇటీవల చిత్రీకరించామన్నారు. ఇందులో రమ్యశ్రీ, సూర్య, కళ్ళచిదంబరం, డ్యాన్సర్లు, పాల్గొన్నారని, దీనికి రాజేంద్రప్రసాద్ నృత్యరీతులను సమకూర్చారని చెప్పారు. ఈ నెలలోనే ప్రారంభమయ్యే మరో షెడ్యూల్‌లో బ్యాలెన్స్ టాకీని, నాలుగు పాటలను చిత్రీకరించనున్నట్లు తెలిపారు. సినిమా సంతృప్తికరంగా వస్తుందని చెప్పారు. కృష్ణ ఈ సినిమాలో ఎంతో గ్లామర్‌గా కనిపించి అభిమానులను కనువిందు చేస్తారని భీమేశ్వరరావు వివరించారు. కృష్ణ, రాధ, ఎం.ఎస్. నారాయణ, ఎల్.బి.శ్రీరాం, మల్లికార్జునరావు, సుధాకర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా రామకృష్ణ పాటలు - సంగీతం: ఎం.ఎస్.బాబు, ఎడిటింగ్: మోహన్, రామారావు. సమర్పణ డా.అర్జున్ దళవాయి; రచన, నిర్మాణం, దర్శకత్వం: భీమేశ్వరరావు మంజులూరి.

### 'నేను పెళ్ళికిరెడీ' అంటున్న శ్రీకాంత్

కబడ్డీ, కబడ్డీ ఘనవిజయం తరువాత వెంకీ తీస్తున్న మరో ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రంలో శ్రీకాంత్ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. లయ, అనిత హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో ప్రతిపాత్ర సమానమైన గుర్తింపు ఇవ్వబడిందని దర్శకుడు వెంకీ తెలిపారు. ఈ చిత్రం షూటింగ్ నగరంలోని వివిధ ప్రాంతాలలో తీస్తున్నారు. తమ్మారెడ్డి భరద్వాజ ఈ చిత్రానికి నిర్మాత కాగా, సంగీతం చక్రి సమకూరుస్తున్నారు.

# చూపుల్లో సూపర్ శృంగారం

తెరపై సెక్స్ లేకుండా, చూసే వారిలో కామోద్దీపన కలుగ చేసేలా నటించిన సెక్సియెస్ట్ సెక్స్‌లెస్ మూవ్‌మెంట్‌పై ఇటీవల ఒక ఆంగ్లపత్రిక సర్వే నిర్వహించింది. దీనిలో నటి జెన్నీఫర్ లోపెజ్, నటుడు జార్జి క్లూనీ సెక్సియెస్ట్, సెక్స్‌లెస్ స్టార్స్‌గా ఎన్నికయ్యారు. గత 50ఏళ్లలో వచ్చిన 50చిత్రాలను ఎంపిక చేసి, వాటిలో నటించిన వారి హావభావాలను బట్టి ఈ సర్వే నిర్వహించారు. 1988లో హిట్ చిత్రం అవుట్ ఆఫ్ సైట్‌లో క్లూనీ, లోపెజ్ కారులో పాల్గొన్న శృంగార సన్నివేశం అన్నిటికంటే ఎక్కువ మార్కులు సంపాదించుకొంది. క్లూనీ, లోపెజ్ ఇద్దరూ చక్కని శరీర సౌష్ఠవం వున్నవారే, వారి నగ్న శరీరాలను ఉపయోగించి అద్భుతమైన శృంగార సన్నివేశాలు చిత్రీకరించవచ్చు. కానీ ఈ చిత్రంలో వీరిద్దరూ కేవలం తమ హావభావాలతోనే చూసేవారికి మత్తు కలిగిస్తారు. అదే ఆ జంటను ఈ పోటీలో అగ్రస్థానంలో నిలిపింది అని సర్వే నెరపిన పత్రిక ప్రతినిధి చెబుతున్నాడు.

### తరుణ్, శ్రియ కాంబినేషన్

తెలుగు చిత్ర సీమలో సెన్సేషన్ క్రియేట్ చేసిన జంట ఏదైనా ఉంది అంటే అది శ్రియ, తరుణ్‌దే అని చెప్పాలి. 'నువ్వే నువ్వే' ఘన విజయం తరువాత ఈ లవ్‌లీ జంట, దర్శకుడు రమణ డైరక్షన్‌లో శ్రీస్రవంతి మూవీస్ పతాకంపై రూపొందుతున్న చిత్రంలో మళ్లీ ప్రేక్షకులను రంజింపచేయనున్నారు. ఈ చిత్రంలోని మూడు పాటలు జర్మనీలో చిత్రీకరించారు. ఆస్ట్రేలియాలో కూడా కొంత భాగం పాట చిత్రీకరించారు.



'శ్రీరామచంద్రులు'లో రాజేంద్రప్రసాద్, రాశి

# ఫ్లాపులతో దియా పట్లీలు

హైదరాబాద్ యువతి, మిస్ ఆసియా పసిఫిక్ టైటిల్ సొంతం చేసుకొని బాలీవుడ్‌లో హీరోయిన్‌గా రాణించాలనుకొన్న దియామిర్జా ఆశలు అడియాశలే అయ్యాయి. ఆమె నటించిన చిత్రాలన్నీ ఫ్లాప్ కావడంతో ఫ్లాప్‌ల రాణి ఇమేజ్ వచ్చింది. ఇదే విషయాన్ని ఇటీవల హైదరాబాద్ వచ్చిన ఆమెను ప్రస్తావిస్తే నేను ఫ్లాప్‌ల రాణిని కాదు. ఇప్పటి వరకు నేను నటించిన సినిమాలన్నీ ఫ్లాప్ అయ్యాయని అంగీకరిస్తాను. కాని ఆ సినిమాలు బాగా ఆడకపోవడానికి కారణం నేను కాదు. ఓ సినిమాకు సంబంధించి జయాపజయాల విషయాలలో అందరికీ సమాన బాధ్యత వుంటుందే తప్ప అది ఒక్కరికే పరిమితం కాదు. ఫ్లాప్‌లకు నేనే కారణమైతే ఖలీద్ మహమ్మద్. తాహ్ జీచ్, అమోల్ సెగీ సంభవ్, పద్మకుమార్ సినిమా, సహారా సంస్థ సినిమా, అజయ్‌దేవగన్ దర్శకత్వంలో తీసే సినిమాల్లో నటించే అవకాశం ఎలా వస్తుందని ఎదురు ప్రశ్నించింది. తన బాయ్ ఫ్రెండ్ బంటి సచ్‌దేవ్, నేహా ధూపియాతో తిరగడం లేదని, అతడు తననే పెళ్లి చేసుకొంటానంది.

### బెయాన్స్ అలవాట్ల కోసం

సెక్సీ పాప్‌స్టార్ బెయాన్స్ నోలిస్

## మంచి కాలం కోసం ఎదురు చూపులు

అంటే ప్రస్తుతం అమెరికా, యూరప్ దేశాల్లోని కుర్రకారు పడి చచ్చిపోతున్నారు. అమ్మాయిలు ఆమెలా నాజుగ్గా తయారవ్వాలని ప్రయత్నిస్తొంటే, ఆమె కౌలతలు సంపాదించాలని అబ్బాయిలు తహతహలాడుతున్నారు. తన అందాలు కాపాడుకోవడానికి మధ్యాహ్న భోజనంగా కేవలం ఆరు టమోటా స్లైసులు, నాలుగు దోసకాయ ముక్కలు తింటానంటుంది బెయాన్స్ నోలిస్. అమ్మడి వీరాభిమానులు కూడా తిండి మానేసి, మధ్యాహ్నం పూట టమోటా, దోసకాయ ముక్కలతోనే గడిపేస్తున్నారు. దీంతో ఓ నెల తిరిగే లోగా వారిలో హిమోగ్లోబిన్ తగ్గిపోయి నీరసం వచ్చేసింది. ఓ నలభై మందిని పరీక్షించిన డాక్టర్లు వారి అనారోగ్యానికి బెయాన్స్ ప్రకటించిన డైటే కారణమని చెప్పారు.

### ముగ్గురు హీరోలతో అమ్మ ఆర్ట్స్ చిత్రం

గతంలో విజయవంతమైనచిత్రాలు నిర్మించిన అమ్మ ఆర్ట్స్ ఆదిరెడ్డి ఓ భారీ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్.కృష్ణ సమర్పణలో శ్రీ ఆదిసత్య ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించనున్న ఈ చిత్రంలో ముగ్గురు హీరోలు నటిస్తారు.

తరువ 11వపేజీలో

# ఒకరాధ - ఇద్దరు కృష్ణుల పెళ్లిలో నవ్వులపూలు

## చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

ఇద్దరు అబ్బాయిలు ఒక అమ్మాయిని ఎలా పెళ్లిచేసుకుంటారు అన్న విషయమే శ్రీ బాలాజీ క్రియేషన్స్ సంస్థ నిర్మించిన "ఓ రాధ ఇద్దరు కృష్ణుల పెళ్లి"- చిత్రం కథాంశం. ఇద్దరు కృష్ణులు ఒక రాధను పెళ్లి చేసుకోవడం సాంప్రదాయ విరుద్ధం. అదే ఈచిత్రంలోని సమస్య, సస్పెన్సు. ఒకే ఆఫీసులో పనిచేస్తూ, ఒకే ఇంట్లో బాడుగకు వుంటూ వున్న విశ్వ, మురుగలకు ఒకరంటే ఒకరికి పడదు. మురుగ తమిళ కుర్రవాడు. ఆంధ్రా వచ్చి స్థిర పడ్డాడు. విశ్వ తెలుగువాడు. ప్రాంతీయాభిమానం ఎక్కువ. వీరిద్దరూ ప్రతి దానిలో పోటీ పడుతుంటారు. ఒకరిని మించి ఒకరు అధికులమనిపించుకోవాలని ప్రయత్నిస్తారు. ఒకరికి దక్కవలసిన దాన్ని మరొకరు దోచెయ్యాలని ఎత్తులు వేస్తారు. విశ్వగా శ్రీకాంత్, మురుగగా ప్రభుదేవా నటించారు. ఈ ఇద్దరు కుర్రాళ్లు పని చేస్తున్న కంపెనీ మేనేజరు బుచ్చయ్య (తనికెళ్ల భరణి) కూతురు శశిరేఖ (సమిత) అమెరికా నుంచి వస్తుంది. ఆమె అందగత్తె. ఆమె ప్రేమను పొందాలని విశ్వ, మురుగ ఒకరికి తెలియకుండా ఒకరు ప్రయత్నిస్తారు. నానా తంటాలు పడి ఆమెను ప్రేమ ముగ్గులోకి దింపేస్తారు. ఓ రాధతో ఇద్దరు కృష్ణుల ప్రేమవిహారం జోరుగా సాగుతుంది. ఇది తెలుసుకున్న శశిరేఖ తండ్రి బుచ్చయ్య ఈ ఇద్దరు కుర్రాళ్ల శక్తి సామర్థ్యాలను ఉపయోగించుకొని తాను లాభం పొందేందుకు పథకం పన్నుతాడు. తన పనులన్నీ సక్రమంగా నిర్వహిస్తే తన కూతురు శశిరేఖ నిచ్చి పెళ్లిచేస్తానని ఒకరికి తెలియకుండా ఒకరికి చెప్తాడు బుచ్చయ్య. శశిరేఖ మీది ఆశతో ఇద్దరు కుర్రాళ్లు బుచ్చయ్య పనులన్నీ అతనికి అనుకూలించేట్టు చేస్తుంటారు. ఇంతలో బాలరాజు (సునీల్) అనే శ్రీమంతుడు కథలోకి ప్రవేశిస్తాడు. డబ్బుకు కక్కుర్తిపడే బుచ్చయ్య తన కూతుర్ని బాలరాజుకిచ్చి పెళ్లి చెయ్యాలనుకుంటాడు. అందుకు శశిరేఖ అంగీకరించదు. శశిరేఖ అనే ఆ రాధ, ఇద్దరు కృష్ణులనబడే ఇద్దరు యువకులనే పెళ్లి చేసుకునేందుకు పట్టుబడ్తుంది. ఇద్దరు యువకులు ఒక అమ్మాయిని పెళ్లి చేసుకోవడం సభ్యతకాదు కదా! సస్పెన్సు కోసం చిత్రం పేరు "ఓ రాధ ఇద్దరు కృష్ణుల పెళ్లి" అని పెట్టినా, దర్శకుడు జి. నాగేశ్వరరెడ్డి, శశిరేఖతో ద్విపాత్రాభినయం చేయించడంతో రెండో రాధ తయారైంది. సస్పెన్సు తొలగిపోయింది. సాంప్రదాయంగా పెళ్లి జరిగిపోయింది.

జనార్ధన మహర్షి వ్రాసిన కథకు దర్శకుడు వినోద భరితంగా తెరకెక్కించాడు. కథ, వినోదాన్ని అందించే విధంగా కుదిరింది. ఆ విధానాన్ని దర్శకుడు తన స్క్రీన్‌ప్లే శక్తితో హాస్యవల్లరికి అనుకూలించే సన్నివేశాలను సమకూర్చాడు. సన్నివేశాలనే గాక పాత్రలను కూడా వినోదాత్మకంగా తీర్చాడు. శ్రీకాంత్, ప్రభుదేవాలు హీరోలైనా కమెడీయన్లుగా చక్కగా రాణించారు. హాస్యం పండించారు. బ్రహ్మానందం ఎం.ఎస్.నారాయణ, ఎల్.బి.శ్రీరాం, కోవై సరళ వారి

తరువ 11వపేజీలో

# వారఫలాలు

తే20.9.2003 నుంచి 26.9.2003 వరకు మేషంలో రాహువు; తులలో కేతువు; మిథునంలో శని; కుంభంలో కుజుడు; సింహంలో బుధ, గురులు; కన్యలో రవి, శుక్రులు; మిథున, కర్కాటక, సింహ, కన్యలలో చంద్రుడు సంచరిస్తారు.



## మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1పాదం)


ఆర్థికంగా ఆశించినంత పురోభివృద్ధి వుండదు. స్థిరమైన ఆలోచనలు చేయలేరు. భూ, గృహ రుణాలకై చేసే ప్రయత్నాలకు కొంత అనుకూలం. స్వంత నిర్ణయాలకు ప్రాధాన్యత ఇవ్వటం మంచిది. కుటుంబ సభ్యుల సహకారం వుంటుంది. అకారణ కలహాల నుండి కొంత విశ్రాంతి పొందగలరు. ఉద్యోగులు ధనపరంగా సంతృప్తిని పొందగలరు. అధికారమన్ననలు వుంటాయి. కోర్టు వ్యవహారాలు, జాప్యమవుతున్నా ఇతర ముఖ్య పనులందు పట్టుదల ఓర్పు, నేర్పులతో మెలిగిన సానుకూలత లభిస్తుంది.



## వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2పాదాలు)

కుటుంబంలో కొంత అశాంతి వుంటుంది. ధన విషయంలో ఒడిదుడుకులున్నా ఖర్చులను అధిగమించగలరు. అనారోగ్యం వుంటుంది. వృత్తి, వ్యాపారాలందు కొంత పురోభివృద్ధి వుంటుంది. కళా రంగంలో వారికి ప్రోత్సాహకరంగా వుంటుంది. శుభకార్య ప్రస్తావనలకు అనుకూలం. బంధుమిత్రుల సహాయ సహకారాలతో అభివృద్ధి సాధింపగలరు. ఇతరులతో జాగ్రత్తగా వ్యవహరించాలి. నూతన పరిచయాలు అనుకూలించవు. శుభకార్య నిర్ణయాలలో ఫలితాలు నిదానంగా వుంటాయి.



## మిథునం

(మృగశిర3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

ఆర్థికంగా ఆశించినంత అభివృద్ధి వుండదు. ఆరోగ్య విషయంలో ఆందోళన తప్పదు. బంధుమిత్రుల సహాయ సహకారాలు ఆశించినంతగా వుండవు. పట్టుదలతో ప్రయత్నించినా పనులందు వృతిరేక ఫలితాలు తప్పవు. చిరాకు, సోమరితనం తగ్గించుకొని ఓర్పుతో మెలిగిన మున్ముందు అభివృద్ధి పొందగలరు. ఉద్యోగులకు మిశ్రమ ఫలితాలుంటాయి. ఇనుము, సిమెంటు వ్యాపారస్తులకు సామాన్యంగా ఉంటుంది.



## కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్రేషలు)

నిరుద్యోగులకు ఆశాజనకంగా వుంటుంది. కుటుంబ సమస్యలు తొలగి కొంత విశ్రాంతిని పొందగలరు. ఆర్థికంగా అభివృద్ధిని సాధించినా హఠాత్తుగా ఊహించని ఖర్చులకు లోనవుతారు. దీర్ఘకాల బకాయిలు అందే సూచనలు గలవు. కాంట్రాక్టర్లకు ఒత్తిడి వుంటుంది. కోర్టు వ్యవహారాలను వాయిదా వేసుకోవడం మంచిది. ఉద్యోగులకు అధికారులకు మధ్య సమన్వయం ఉండగలదు. ప్రయాణాలందు లాభపడగలరు. నూతన పరిచయాలు లాభిస్తాయి.



## సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1వపాదం)

ఆర్థికాభివృద్ధి పూర్వం మాదిరే వుంటుంది. బంధుమిత్రుల సహాయ సహకారాలు వుంటాయి. కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వర్తించే పనులందు లాభపడగలరు. సంఘంలో కీర్తిప్రతిష్టలు బాగుంటాయి. అధిక ఖర్చులున్నా అధిగమిస్తారు. భూ, గృహ సంబంధ విషయాలలో ఫలితాలు నిదానంగా వుంటాయి. నూతన రుణాలు చేయకపోవడం మంచిది. తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుంటే లాభపడే అవకాశాలున్నాయి.



## కన్య

(ఉత్తర 2,3,4 పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

వ్యాపారులకు అనుకున్నంత ధనం లభిస్తుంది. అధికారులకు, వ్యాపారులకు సమన్వయం వుంటుంది. తీవ్ర కృషి, పట్టుదలలతో అనుకున్న లక్ష్యాలను సాధిస్తారు. ఉద్యోగులకు మిశ్రమ ఫలితాలుంటాయి. విద్యార్థులకు అనుకూలం. నూతన వృత్తి, వ్యాపార విషయాలను గోప్యంగా వుంచుకోవడం మంచిది. దగ్గర వారే మిమ్మలను చూచి ఈర్ష్య పడతారు. కోర్టు వ్యవహారాలను వాయిదా వేసుకోవడం మంచిది. ఉపాధ్యాయ వృత్తిలోని వారికి ఆటంకాలేర్పడినా తొలగిపోతాయి.

## పంచాంగం

సెప్టెంబర్ తిథులు

20తేది శుక్రమూఢమి సమాప్తి

భాద్రపద బహుళ

| | | | | |
|---|---|---|---|---|
| తేది20 | శని | నవమి | ఉ | 10.59గం.లకు |
| తేది21 | ఆది | దశమి | ప | 11.53గం.లకు |
| తేది22 | సోమ | ఏకాదశి | ప | 12.28గం.లకు |
| తేది23 | మంగళ | ద్వాదశి | ప | 12.22గం.లకు |
| తేది24 | బుధ | త్రయోదశి | ప | 11.43గం.లకు |
| తేది25 | గురు | చతుర్దశి | ఉ | 10.48గం.లకు |
| తేది26 | శుక్ర | అమావాస్య | ఉ | 9.21గం.లకు |

నేలనూతల శ్రీనివాస మూర్తి



## తుల

(చిత్త3,4పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

ఆధ్యాత్మికంగా సంతృప్తికరంగా వుంటుంది. సంఘంలో మీ మాటే చెల్లుబాటవుతుంది. కుటుంబ కలహాల పట్ల అవగాహన అవసరం. సంగీత, సాహిత్య, కళా రంగాలలో వారికి నిరుత్సాహం తప్పదు. ఆర్థికంగా నష్టపోయే అవకాశాలున్నాయి. పట్టుదలతో ప్రయత్నించిన నిదాన ఫలితాలుంటాయి. తొందరపాటు, విసుగు, కోపం వల్ల నష్టపోయే అవకాశాలున్నాయి. శుభకార్య ప్రస్తావనలకు అనుకూలం కాదు. వాగ్వివాదాలకు దూరంగా వుండడం మంచిది.



## వృశ్చికం

(విశాఖ4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

భూ, గృహ సంబంధ విషయాలలో ప్రణాళికలు అనుకూలిస్తాయి. తొందరపాటు తగ్గించుకొంటే లాభపడతారు. ఇనుము, సిమెంటు వ్యాపారస్థులకు అభివృద్ధి వుంటుంది. ఆరోగ్యపరంగా ఆనందంగా గడపగలరు. అపోహలు తొలగి దూరమైన వారితో మెలిగి లాభపడతారు. ఉద్యోగులకు అధికారుల ప్రోత్సాహం వుంటుంది. స్థానచలన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు మానసిక అశాంతి తప్పదు. కాంట్రాక్టర్లకు ఆర్థికంగా బాగుంటుంది. రావాల్సిన ధనం తీవ్ర ప్రయత్నం మీద చేతికందుతుంది.



## ధనస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదము)

చిన్న, చిన్న విషయాలే వాదులాటకు దారితీయవచ్చు. నూతన పరిచయాలు అనుకూలిస్తాయి. దైవ చింతన పెరుగుతుంది. ఆధ్యాత్మిక విషయాలలో ఎక్కువ ఆసక్తి కనబరుస్తారు. స్థిర చరాస్తుల విషయాల పట్ల ఆలోచనలు అనుకూలిస్తాయి. ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. నూతనోత్సాహంతో అభివృద్ధివైపు సాగగలరు. విరోధాలకు దూరంగా వుండడం మంచిది. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. స్వంత నిర్ణయాలు అమలు చేయడం మంచిది.



## మకరం

(ఉత్తరాషాఢ, 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ1,2పాదములు)

కోపం, విసుగు తగ్గించుకోవడం మంచిది. ఎదుటివారు మిమ్మల్ని అపార్థం చేసుకొనే అవకాశాలున్నాయి. ఆరోగ్య విషయంలో కొంత ఆనందం పొందగలరు. ఆర్థికంగా ఒడుదుడుకులున్నప్పటికీ ఖర్చులను అధిగమిస్తారు. సాంకేతిక రంగంలో వారికి ఫలితాలు నిదానంగా వుంటాయి. దైవచింతన పట్ల ఆసక్తి చూపుతారు. కుటుంబంలో కొంత మానసిక అశాంతి తప్పదు. వ్యాపారస్థులకు మిశ్రమ ఫలితాలుంటాయి. కోర్టు వ్యవహారాలు ఆందోళనకు గురిచేస్తాయి.



## కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఆర్థికంగా బాగుండదు. అకారణ కలహాలకు దూరంగా వుండడం మంచిది. స్థిరచరాస్తుల విషయంగా తీసుకొనే నిర్ణయాలు అంతగా అనుకూలించవు. అనారోగ్య సమస్యలతో ధన వ్యయం. స్థిర నిర్ణయాలు అమలు చేసేందుకు కొంత ప్రతికూలం. అకారణ కలహాలేర్పడి తొలగుతుంటాయి. రావాల్సిన ధనం చేతికందడంలో కొంత జాప్యం జరుగుతుంది. నూతన పెట్టుబడులకు కొంత అనుకూలం. వ్యవసాయ రంగంలో వారికి ఆర్థికంగా బాగుంటుంది.



## మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆర్థికంగా ఒడిదుడుకులున్నప్పటికీ, ఖర్చులను అధిగమిస్తారు. దైవ కార్యాలపట్ల ఆసక్తి కనబరుస్తారు. దూర ప్రయాణాల వల్ల అధిక ఖర్చులుంటాయి. గృహ సంబంధ విషయాలపట్ల ఫలితాలు నిదానం. ఉద్యోగులకు అధికార వత్తిడులు వుంటాయి. ఓర్పు, నిదానంతో మెలిగిన సమస్యలను అధిగమించగలరు. రియల్ ఎస్టేట్ రంగంలో వారికి బాగుంటుంది. సాంకేతిక రంగంలో వారికి ఆశించినంత ఫలితాలుండవు.

## జనవాణి

3వ పేజీ కొరవ

పెట్టి కొత్త పెళ్లికూతురిలా తయారు చేశారు. జెఎస్‌రెడ్డి చేసిన ఆధునీకరణ పనులవల్ల మరో 50ఏళ్లు టౌన్‌హాల్ సాంస్కృతిక కార్యక్రమాలతో విరాజిల్లుతుంది. ఒక మంచి పనిచేసిన జెఎస్‌రెడ్డికి అభినందనలు.

నెల్లూరు బి.పట్టాభిరామయ్య


**Before the District Consumer Redressal Forum :: Nellore**

**C.D.No: 138/2003**

Pothuru Madhu Babu... Complainant

Vs

M/s. City Financiers, rep. by its partners 1.Gadamsetty Gopal and others... Respondents

**NOTICE**

R3 To. Konjeti Venkata Lavanya D/o. Radha Krishnaiah, 5/946, Stonehousepet, Nellore-2.
R4 To. Mulamreddy Subbarami Reddy S/o. Venkata Krishna Reddy, 16/1059, Pogathota, Nellore-1.
R5 To. Chilamkurthi Prabhakar Babu S/o. Rama Murthy, 16/1330, Somasekharapuram, Nellore-3.
R8 To. Garlapati Sreerama Murthy S/o. Hanumantha Rao, 5/224-2, Sri Rangarajapuram, Nellore-2.
R9 To. Peruri Venkata Narasimha Rao, S/o. Mohan Rao, 3/514, Lakshmipuram, Nellore.

పై నెంబరు కేసులో మీకు నోటీసు సుజుత్తం తే23-9-2003కి వాయిదా వేసియున్నది. వాయిదా రోజు ఉదయం 10-30గం.లకు మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై ఫోరంలో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల మీపై ఏకపక్ష తీర్మానించబడును.

J.జయరామ్‌నాయుడు B.Com., B.L., పిటీషనర్ తరపు అడ్వకేటు, నెల్లూరు


## కృత్రిమ వర్షాలు కురిపించాలి

జిల్లాలో వర్షాలు పడే సూచనలు కనపడడం లేదు. మెజార్టీ మండలాలలో మంచినీటి సమస్య మరీ జాస్తిగా వుంది. వర్షాలు లేక వ్యవసాయ పనులు ఇంత వరకు మొదలు కాలేదు. జిల్లాలో కృత్రిమ వర్ష ప్రయోగానికి మంత్రి చంద్రమోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని సన్నద్ధం చేయాలి

నెల్లూరు వి. రమణయ్య

## 50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

ఎంత కార్యమైనా చేయగలడుగదా!

### శాస్త్రిగారి శతవార్షికోత్సవం

శ్రీ వేదం వెంకట్రాయశాస్త్రిగారి శత వార్షికోత్సవం సందర్భంలో వ్యాస రచనలో, అభినయంలో పోటీలు జరగును. విద్యార్థులు విద్యార్థినులు పాల్గొన వచ్చునని కన్వీనరు శ్రీ గుర్రం సుబ్బరామయ్యగారు తెలియజేస్తున్నారు.

### జిల్లాలో కలరా

12-9-53తో అంతమైనవారంలో గూడురు తాలూకాలో రెండు గ్రామాల్లో కలరా 4గురుకు తగలగా ఒక్కరు మరణించారు. గూడూరు మున్సిపాలిటీలో 28మందికి తగిలితే ఒక్కడు మాత్రం మరమించారు. సూళ్లూరుపేట తాలూకాలో 3 గ్రామాల్లో 19 మందికి తగిలితే 6మంది చనిపోయారు. వెంకటగిరిలో ఒక్క గ్రామంలో ఒకరికి మాత్రం కలరా సోకింది. ఎవ్వరూ చనిపోలేదు. రాపూరు తాలూకాలో 4గ్రామాలలో 21 మందికి తగులగా 6మంది మరణించారు. నెల్లూరు తాలూకాలో 8గ్రామాల్లో 21 మంది కలరా సోకింది. 4గురు మరణించిరి. కోవూరు తాలూకాలో 4 గ్రామాల్లో 12 మందికి తగులగా 5గురు మరణించారు. కావలి తాలూకాలో ఒక్క గ్రామంలో 8మందికి కలరా సోకితే 4గురు మరణించారు. ఉదయగిరి తాలూకాలో 2 గ్రామాలలో 9మందికి తగులగా ఇరువురు మరణించారు. కందుకూరు తాలూకాలో ఒక గ్రామంలో ముగ్గురకు సోకితే ఇరువురు మరణించిరి.

### రిజర్వుబాంకు రిపోర్టు

1952-53 సంవత్సరం రిజర్వు బ్యాంకు రిపోర్టు మొన్ననే బయల్వెడలింది. ఆ రిపోర్టులో ఆహార వస్తువుల, పారిశ్రామిక ముడిపదార్థాల ధరల పెరుగుదలను గూర్చి వివరించ బడింది. కాని వాటికి సంబంధించిన వివరాలు యివ్వలేక పోయింది. మనదేశపు వస్తువుల ధరలకు విదేశాల్లోని ధరలకు చాల తేడావుంది. విదేశాలలో అసలు వస్తువుల ధరలు ఈ సంవత్సరారంభం నుండి పడిపోతూనే వున్నాయి. ధరల పెరుగుదలకు కొన్ని వస్తువులలో యిటీవల జరిగిన స్పెక్యులేషన్ ఈ రిపోర్టు కారణంగా సూచిస్తున్నది. అదే నిజమైతే పంచవర్ష ప్రణాళిక అంచనాలు తల్లక్రిందులౌతాయి, అన్ని వస్తువుల సరాసరి పరిమాణము 1950 జూన్ నెలలో 397.11 వుంటె 1953 జూలై నెలలో 409.8గా వుంది. ఇది నూటికి 3.2వంతైనా, ఇతర దేశాల పరిమాణాల దామాషాలతో పోల్చిచూచినప్పుడు చాల తక్కువైయున్నా, అమెరికా యింగ్లాండులలో కొరియా యుద్ధానికి పూర్వపు ధరలు చాలా తక్కువగా యుండివుంటె, ఆనాటికే మన దేశంలో ధరలు చుక్కలంటి వున్నవి. ఇది ఆందోళనకరమైన పరిస్థితే. ఈ రిపోర్టులో వ్యష్టిపరమైన వ్యాపార రంగంలో పెట్టుబడుల వివరాలుగాని, ప్రజల వద్ద సేవింగ్సు వివరాలు గాని కానరావడంలేదు. వడ్డీ రేట్లు పెరిగినందువల్ల ఆ వివరాల సేకరణ సాధ్యం కాలేదని రిజర్వుబ్యాంకి సంజాయిషీ చెప్పడం భావ్యముగా లేదు. పంచవర్ష ప్రణాళికకాలం రెండున్నర సంవత్సరాలు గడచిపోతున్నా దేశంలోని సాధనావకాశాలను గూర్చి యిప్పటికీ సరియైన సమాచారం, వివరాలు లేకుంటె నాగరికుల మాట అటుంచి, సామాన్యుడు కూడా నవ్విపోడా? యిప్పటి ప్రణాళికలన్నీ దుర్దశలో వుండేందుకివే కారణాలు. ఇప్పుడైనా ప్రభుత్వం, ప్లానింగ్ కమిషన్ కళ్లు తెరిచి సరైన స్టాటిస్టిక్సు సేకరించాలి. స్టాటిస్టిక్సు లేకుండా ప్లానింగ్ అనేది వట్టి బూటకం. దేశీయార్థికవ్యవస్థ చాల ఒడుదుడుకుల్లో వుంది. ఇదొక విపత్కర విపరీత పరిస్థితి. దీనిని శాస్త్రీయంగా పరిష్కరించకపోతే అగ్నిపర్వతంవలె ఒకనాడు బ్రద్దలయ్యే ప్రమాదముంది. ఈ ప్రమాదాన్నే పరోక్షంగా రిజర్వుబాంకు రిపోర్టు తెలియజేస్తున్నది. ఆర్థికవ్యవస్థను చక్కబరచి ఆర్థిక సాంఘిక రంగాలల్లో ఉధృతమైన సంస్కరణలను కొనిరానిదే పరిస్థితి చక్కబడదు. రాజ్యాధినేతలు విజ్ఞతతో ప్రవర్తిస్తారని ఆశిస్తున్నాము. లేనిచో దేశాన్ని హింసాయుత దౌర్జన్య శక్తుల చేతుల్లో వదలవలసి వస్తుందేమో!

# వాస్తు గోళాలు తప్పేట తాళాలు!

వాస్తు సందేహాలు-సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 2338159
C/o జమీన్‌రైతు,
పొగతోట సెంటర్, నెల్లూరు - 1

డా. ప్రకాశానందగిరి    చెన్నై

* వాస్తులో 'కుంట'కూ 'గొర్రు' కూ అంకగణితం ప్రకారం తేడా ఏమిటి? మీకు తెలుసా?

వాస్తులో ఒక 'కుంట' 32 అంకణాలవుతుంది. ఒక 'గొర్రు' 59 కుంటలవుతుంది. అంటే 1887 1/2 అంకణాలవుతుంది.

వి. చాముండేశ్వరి    అనంతపురం

* వాస్తు శాస్త్రం మహారాజుల భవంతుల కోసం రాసిందనే అపవాద వుంది?

మీరన్నది, విన్నదీ నిజమే! అయితే రాజసౌధాల నుండి పూరి గుడిసెల నిర్మాణాల వరకూ ప్రకరణాలున్నాయి అది మరచి పోతే ఎట్లా?

ఎస్. ఉషాకిరణ్    బెంగుళూరు

* మా స్థలం వాస్తు బాగుంది. మా మొత్తం ప్లాట్లు స్థలం వాస్తు దోషంగా వుంది. ప్రభావం వుంటుందా?

స్థల వాస్తు ప్రధానం. వాస్తు ప్రకారం గృహ నిర్మాణం చేసుకోండి. ప్లాట్లు స్థలం విషయం అంటారా? కొద్ది ప్రభావం తప్పక వుంటుంది.

ఎస్. ప్రకాశరావు    వరికుంటపాడు

* మా నాన్నమ్మ ఈ మధ్య చని పోయింది. మేమింట్లో వుండవచ్చా?

శుద్ధి కార్యక్రమం చేయించి, దేవుడి గదిలో దక్షిణం చూసేలా ఆమె ఫోటో తగిలించి, నిరభ్యంతరంగా ఉండవచ్చు.

వి. హనుమంతరావు    నెల్లూరు

* స్థలం కొనిన తర్వాత పునాదుల్లో ఎముకలు కనిపించాయి. ఇప్పుడేం చేయమంటారా? పరిష్కారం చెప్పండి?

స్థలాన్ని శుద్ధి చేయించి, ఒకసారి వాస్తు శాస్త్రజ్ఞుడికి చూపించి, తిరిగి నిర్మాణం ప్రారంభించండి. భయపడ వద్దు.

జి. వెంకటేశ్వరరావు    నెల్లూరు

* మా హౌసింగ్ బోర్డు కాలనీ బాగు పడుతుందా?ఎప్పటికి అభివృద్ధి సాధిస్తుంది?

ఆగ్నేయ స్థల నిర్మాణాలు చాలా నిదానంగా అభివృద్ధి చెందుతాయి. నైరుతి స్థలాలు కూడా అంతే.

ఎన్. శారదా రాధాకృష్ణ    చెన్నై

* విధిరాతకూ, వాస్తుకూ సంబంధం ఏమిటి? ఎలా వుంటుంది?

విధి, వాస్తూ సగం ప్రభావాలు చూపుతాయని 'బృహస్సంహిత'విశ్వకర్మ వాస్తు' చెబుతున్నాయి.

# అందమొచ్చిందో

మొదటి పేజీ కొరవ

చినా ఆ కంఠ స్వరాలు గింగురుమంటూ విన్పిస్తాయి. అక్కడ ఏ గరికను పలకరించినా అమృత తుల్య గానమాధుర్యంతో వళ్లు త్రుళ్లి పడుతుంది; అక్కడ ఏ సిమెంట్ బెంచి మీద కూర్చున్నా - గుండెను బరువెక్కించే ఆధ్యాత్మిక భావనలతో ఒళ్లు గగుర్పొడుస్తుంది. అక్కడ గాలి పీలిస్తే సాహితీ సుమ సౌరభాలతో తనువు పులకరిస్తుంది. అందుకే ప్రతి నెల్లూరీయుడికి దానితో తాధ్యాత్మత; మమేకత; ఆరాధనా భావం, ఆత్మీయబంధం, అనురాగ స్మృతి, అనందానుభూతి.

1915లో రావుబహుద్దూర్ రేబాల లక్ష్మినరసారెడ్డి గారు నిర్మించారు - టౌన్‌హాల్‌ను! బ్రిటన్ చక్రవర్తి ఆరవ కింగ్‌జార్జి పట్టాభి షేక మహోత్సవ స్మృత్యంకంగా ఆ నిర్మాణం జరిపారు. దీన్నొక సమావేశ మందిరంగా కాక నెల్లూరు పుర ప్రజల మనోవికాస కేంద్రంగా భావిస్తున్నట్లు ప్రకటించారు అప్పట్లో రేబాల లక్ష్మినరసారెడ్డిగారు. ఆయన సంకల్పం అక్షరాలా, సంపూర్ణంగా నెరవేరింది; నెల్లూరు జనజీవన ప్రవంతిలో అదొక భాగంగా మిళితమై పోయింది.

అప్పట్లోనే ఆయన ఇందుకోసం 60వేల రూపాయల వెచ్చించారట. రూపాయికి పదహారు శేర్లు మొలగొలుకుల బియ్యం వచ్చే రోజులవి. టౌన్ నడిబొడ్డున అంకణం స్థలం అర్ధ రూపాయి లెక్కన విక్రయించే పుణ్యకాలం అది. ఇప్పటి బియ్యం వెల అంకణాల విలువతో పోలిస్తే ఆ 60వేలు ఇప్పుడు ఏ 30 లేదా 40 కోట్ల రూపాయలతో సమానమౌతాయి. కేవలం ప్రజల మనోవికాసం కోసం అంత వ్యయం చేయడానికి సంకల్పించిన ఆ నిర్మాత మానసం ఎంత ఉదాత్తమైనదో వూహించుకోవచ్చు.

అయితే అంత గొప్ప టౌన్‌హాలు గత పదిపన్నెండేళ్లుగా సరైన ఆలనా, పాలనా లేక దీనస్థితికి చేరుకున్నది. ఏ మహారాజ శిథిల మందిరంలోకో వెళ్లిన భావన కల్గేది - లోపలకు పోతే! ఆ దయనీయతకు గుండె బావురనని వారు లేరు. రాజ్యసభ సభ్యుడు, వదాన్యతలో



అనుపమాన పేరు ప్రఖ్యాతులు కల్గిన నెల్లూరీయుడు తిక్కవరపు సుబ్బరామరెడ్డి ఒక సందర్భంలో టౌన్‌హాల్‌ను ఎయిర్ కండిషనింగ్‌తో సహా పునరుజ్జీవం కల్పించడానికి సిద్ధపడ్డాడు. కాని అది ఆచరణకు రాలేదు. ఆ అదృష్టం జెఎస్.రెడ్డికి లభించింది.

జెఎస్‌రెడ్డి - కుడిచేతితో చేసే దానం ఎడమ చేతికి తెలియకూడదనుకొనే ఆదర్శప్రాయ వదాన్యుడు. గత ఆరేడేళ్లలో నెల్లూరు జిల్లాలో ఎన్ని సంస్థలకు ప్రాణం పోశాడో - ఆయన తన స్వగ్రామం జగదేవి పేటలో పశు వులాస్పత్రి నుంచి, నెల్లూరు పెద్దాస్పత్రి ఆవరణంలో క్యాన్సర్ నిర్ధారణ కేంద్రం వరకు పలు సేవా సంస్థలకు జీవం కల్పించారాయన. చిల్డ్రన్ పార్క్ రూపశిల్పి ఆయనే. తన వదాన్యతతో ఒక్కొక్క సంస్థ రూపం సంతరించు కొనేవరకు అటుకిటుకనూ దగ్గరుండి మోయించడం; ఆ తర్వాత ఏమెరుగని వాడివలె ప్రక్కకు తప్పుకోవడం ఆయన నైజం. కనీసం చిల్డ్రన్ పార్కుకు కూడా తన పేరు పెట్టడానికి ఇష్టపడలేదు. అప్పటి కలెక్టర్ శ్రీమతి శ్రీలక్ష్మి ఎంత వత్తిడి చేసినా ఒప్పించుకోలేదు. అదీ ఆయన హృదయ ఔన్నత్యం, విశాల మానసం!

రెండేళ్ల నుంచి తన తండ్రి జక్కా రంగారెడ్డి స్మృత్యంకంగా టౌన్‌హాల్‌లో పద్య నాటకాల పోటీలు నిర్వహిస్తున్నాడు జెఎస్‌రెడ్డి. గత ఏడాది ఆ నాటక పోటీల ప్రారంభానికి వచ్చిన సినీనటుడు జెవి సోమయాజులు టౌన్‌హాలు దుస్థితి చూసి ఛీత్కరించుకొన్నాడు. నెల్లూరీయులను అవమానించేటట్లు మాట్లాడాడు. ఆ వ్యాఖ్యలకు జెఎస్‌రెడ్డి మనసు చివుక్కుమన్నట్లుంది. ఆ సభలోనే టౌన్‌హాల్ పునరుజ్జీవన బాధ్యతను తాను భరిస్తానని ప్రకటించాడు.

చెప్పిన మాట పొల్లుపోలేదు. టౌన్‌హాలు కమిటీ సభ్యుల అనుమతి పొంది, ఆ భవనం గాంభీర్యత , వాస్తు సౌందర్యం, ప్రధాన ఆకృతి వంటివేవీ చెదరకుండా, పునర్నిర్మాణానికి సన్నాహాలు చేశారు. ఇటువంటి కట్టడం పనుల్లో ఆయనకు నైపుణ్యం, అనుభవం అపారం. దేశంలోనే పేరున్న కాంట్రాక్టర్లలో ఒకరు కదా? పనులు చకచకా జరిగిపోయాయి.

టౌన్‌హాలు పాత కప్పు పూర్తిగా తొలగించి, కేరళ నుంచి అదే రకం కొత్త పెంకులు తెప్పించి, తమిళనాడుకు చెందిన నిపుణుల చేత పాత పద్ధతిలోనే కప్పించారు. తూర్పు, పడమర ఇనుప దూలలతో వుండిన వరండాను తొలగించి, తిరిగి అదే కొలతలతో శ్లాబ్‌వేసి, పునర్నిర్మించారు. హాలు ఉత్తర భాగంలో వుండిన వర్ధమాన సమాజం గ్రంథాలయాన్ని అక్కడనుంచి తరలించి, ఆ భాగమంతా హాలులో కలిపేసి, వైశాల్యం పెంచారు. లోపలుండిన సిమెంట్ బెంచీలు, చెక్కబెంచీలు తొలగించి మొత్తం కుర్చీలు బిగించారు. వేదికను వెడల్పు చేసి, ఆధునిక లైటింగ్, మైకు, స్పీకర్ల సదుపాయం కల్పించారు. రంగస్థల అవసరాలకు తగినట్లు కర్టెన్లు అమర్చారు. హాలు బయట ఆవరణంలో సిమెంట్ అచ్చులు అమర్చి, పార్కింగ్ సౌలభ్యం కల్పించారు. వరండా గోడలకు టైల్స్ బిగించారు.

ఈ కొత్త హంగులు, రంగులతో పాత టౌన్‌హాలు వన్నెచిన్నెలు సంతరించుకున్నది. దేదీప్యమాన సొగసుతో కళకళలాడుతున్నది. మరొక పాతిక ముప్పయ్యేళ్లవరకు ఇక ఎటువంటి ఢోకా వుండదనడం నిజం.

ఈ పుణ్యం కట్టుకొన్న జెఎస్‌రెడ్డిని టౌన్‌హాలు ప్రేమికులందరూ చాలా కాలం గుర్తు పెట్టుకొంటారు. ఆయన దానాలలో కెల్లా సార్థకమైనదిది.

పునరుజ్జీవనం సంతరించుకొన్న టౌన్‌హాలుకు 14తేది సాయంత్రం నేపథ్యగాయకుడు, సంగీత సామ్రాట్టు ఎస్‌పి.బాలసుబ్రహ్మణ్యం ప్రారంభించారు. గత సంవత్సరం టౌన్‌హాలు దుస్థితి గురించి కటువుగా వ్యాఖ్యానించిన సినీ నటుడు సోమయాజులు గారినే మళ్లీ పిలిపించి, వేదికకు రిబ్బను కత్తిరింపజేయడం ద్వారా చమత్కారమైన సమాధానం ఇచ్చాడు జెఎస్.రెడ్డి.

ప్రారంభోత్సవ సభలో జిల్లా జడ్జి కలెక్టరు, ఎస్‌పి, నాగారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, అగస్త్యరెడ్డి వెంకురెడ్డి తదితరులందరూ పాల్గొన్నారు.

## ఛీటింగ్

4వ పేజీ కొరవ

కుండా నిరోధిస్తామని సమాచార మంత్రి చంద్రమోహన్ రెడ్డి చెప్పారు. 6తేది మంత్రి డిఇఓ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. దుమ్ము కొట్టుక పోయి వున్న ఫైల్లను చూసి ఆశ్చర్య పోయారు. కార్యాలయం అటెండర్ వెంకటయ్యను పేరు పెట్టి పిల్చి నీ వుద్యోగస్థాయి ఎంత? డిఇఓ కార్యాలయంలో నీవు చేస్తున్న బ్రోకర్ పనులేమిటని మందలించారు. బ్రాందీషాపుల యజమానులు, ప్రైవేట్ స్కూళ్ల నిర్వాహకులు చెబితే డిఇఓ కార్యాలయంలో ఫైల్లు కదలడమేమిటి నానెన్స్ అన్నారు. వుద్యోగులు పద్ధతి మార్చుకోకుంటే అందర్నీ బదిలీ చేసి పారేస్తానన్నారు. కార్యాలయంలోకి ఎవరంటే వాళ్లు రాకుండా నిత్యం తలుపులు మూసిపెట్టి వుంచమని ఇన్‌ఛార్జ్ డిఇఓకు సలహా ఇచ్చారు. తానే పాత డిఇఓ నరసింహారెడ్డిని ట్రాన్స్‌ఫర్ చేయించానని మంత్రి పదే పదే చెప్పుకొన్నారు. వుద్యోగులందర్నీ ఒకేరోజు మార్చివేస్తే తప్ప డిఇఓ ఆఫీసు బాగుపడదు. కార్యాలయం తలుపులు మూసేస్తే అవినీతి ఎలా అదృశ్యమవుతుందో మంత్రి గారికే తెలియాలి.

## కలుషిత నీరు

4వ పేజీ కొరవ

భించాడు. తండ్రి చేసే వికృత చేష్టలు భరించలేక లీలావతి విషయాలన్నీ తల్లికి చెప్పి రోదించేది. శేఖరయ్యను, భార్య సరోజనమ్మ పద్ధతి మార్చుకోమన్నా, చెట్టును నాటినవాడే కాయలు తినాలనే మెట్టవేదాంతం చెప్పేవాడట. శనివారం మధ్యాహ్నం పూజగదిలో లీలావతమ్మను చెరిచే ప్రయత్నం చేయగా సరోజనమ్మ అడ్డుపడింది. దీంతో శేఖరయ్య గొడ్డలి తీసుకొని భార్యను నరికే ప్రయత్నం చేయగా, పెనుగులాట జరిగింది. లీలావతి తెడ్డు కర్రతో తండ్రి తలమీద కొట్టడంతో అతను క్రింద పడ్డాడు. సరోజనమ్మ అదే అదనుగా గొడ్డలితో భర్త మెడను నరికింది. బిడ్డ మానాన్ని కాపాడిన ఆ తల్లి పోలీస్ స్టేషన్‌కెళ్లి లొంగిపోయింది. కుమార్తె మానం కాపాడను తాళి తెంపుకొన్న సరోజనమ్మ అభినందనీయురాలు.

## అనారోగ్యం

4వ పేజీ కొరవ

ప్రెస్‌లోని ఎస్-7 కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణం చేస్తున్న ముంబాయికి చెందిన పిజిరావుకు కొబ్బరి నీళ్లలో మందు మందుగా కలిపి ఇచ్చి బంగారు ఉంగరం, నగదు దోచుకున్నారు. అదే సంవత్సరం ఉలవపాడు ఉప్పుకొండూరు స్టేషన్ల మధ్య ఒక ప్రయాణీకుడి వద్ద బంగారు చైన్ దొంగిలించారు. లెక్కలేనన్ని రైల్వే దొంగతనాలు చేసిన ఈ ముఠా టైమ్ బాగోలేక నెల్లూరు రైల్వే పోలీసులకు పట్టుబడింది.

## ప్రచారాలు

5వ పేజీ కొరవ

తున్న కావలి ఆర్టీసీ నైఋతి డివిజన్‌లో చర్చనీయాంశమైయ్యింది. కావలి ఆర్టీసీ తిరగను ప్రభుత్వం జీపునిచ్చింది. ఈ మధ్య పదవీ విరమణ చేసిన ఆర్టీసీ ఈ జీపుకు బాగా ఖర్చుపెట్టి మరమ్మత్తులు కూడా చేయించారు. కాని ఆర్టీసీ సకల సౌకర్యాలున్న కాంట్రాక్టర్ వ్యాన్‌లో తిరుగుతూ అధికార దర్పం ప్రదర్శిస్తున్నారు. ఆర్టీసీ జీపు రిపేరు కొస్తే దాన్ని రిపేరు చేయించుకోవచ్చు లేకుంటే అద్దె వాహనం ఏర్పాటు చేసుకోవచ్చు. కాని ఈప్రాంత పెద్ద కాంట్రాక్టర్ పంపిన వాహనంలో ఆర్టీసీ తిరగడంపై రెవిన్యూ యంత్రాంగమే విస్మయం వ్యక్తం చేస్తోంది.

### ఆప్కో డైరెక్టర్‌గా కాసా గురవయ్య

వెంకటగిరియుడు కాసా గురవయ్య జిల్లా నుంచి ఆప్కో డైరెక్టర్‌గా ఎన్నికయ్యారు. గురవయ్య గతంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్‌గా, 1993 లో ఆప్కో డైరెక్టర్‌గా పనిచేసిన అనుభవముంది. 1984 లో చేనేత కార్మిక వర్గ ప్రతినిధిగా చేనేత పరిశ్రమపై అధ్యయనం చేసేదానికి రాష్ట్రప్రభుత్వం రష్యా కూడా పంపింది.

## పల్టీలు

9వ పేజీ కొరవ

ఈ సందర్భంగా ఆదిరెడ్డి మాట్లాడుతూ లక్ష్మణ్, థ్రిల్లర్ మంజు హీరోలుగా నటిస్తుండగా ఇంకో హీరో పాత్రలో ప్రముఖ నటుడు నటిస్తారని చెప్పారు. పోలీస్ స్టోరీ, అంకుశం వంటి చిత్రాల కోవకు చెందిన కథతో, దీనిని రూపొందిస్తామన్నారు. ఫ్యామిలీ సెంటిమెంట్, కామెడీలకు కూడా ప్రాధాన్యమిస్తామని చెప్పారు. ఫైట్స్ హైలెట్‌గా వుంటాయని, ముగ్గురు హీరోలు పోలీస్ ఆఫీసర్స్‌గా నటిస్తారన్నారు. ఆగష్టు 25న షూటింగ్ ప్రారంభించి ఒకే షెడ్యూల్‌లో చిత్రాన్ని పూర్తి చేస్తామని కథా నాయికలుగా కొత్త వారిని పరిచయం చేస్తున్నామని ఆదిరెడ్డి వివరించారు. దీనికి రచనా సహకారం: శ్రీకంఠ హనుమంతరావు. సమర్పణ ఎస్.కృష్ణ కథ,మాటలు,స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ఆదిరెడ్డి.

## చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

సహజ ధోరణితో హాస్యం ఒలకబోశారు. సునీల్ హాస్యంలో ప్రత్యేకత గోచరిస్తుంది. మరుధూరి రాజా మాటలూ హాస్య సృష్టికి సహకరించాయి. శశిరేఖగా సమిత చాలీ చాలని దుస్తులలో ఒదిగీ ఒదగని తన శరీర అందచందాలతో అలరించింది. భూపతి కెమెరా ఆమె శృంగారానికి హారతి పట్టింది. ప్రతి సన్నివేశ టేకింగ్ గొప్పగా వుంది. చక్రి సంగీతం, పాటలలోను నేపథ్యంలోనూ సమవుజ్జీగా అమరింది. ప్రియురాలి ప్రేమలో పూర్తిగా మునిగి పోయిన విశ్వ (శ్రీకాంత్) కొత్తకొత్త భావాలను వ్యక్తం చేస్తూ పాడిన "నా గుండె కలమే అయితే నీ పేరే రాస్తాలే, నా మనసు పువ్వే అయితే నీ ఒళ్లో పూస్తాలే"- వినసొంపుగా వుంది. ఈ పాట దృశ్యాన్ని భూపతి ఫోటోగ్రఫీ ప్రకృతిని మిళితం చేసి ఇంపుగా చిత్రీకరించాడు. ఈ చిత్రం ఒక వినోదపు విందు.

# నిగూఢమైన సాయితత్త్వ సాగర గర్భంలో దాగిన ఆణిముత్యాలు

## (1990లో పూజ్యశ్రీ బాబూజీ సత్సంగ భాషణకు అక్షర రూపం)



శిరిడీకి కొన్ని లక్షల మంది సాయిభక్తులు వస్తున్నారు. వచ్చిన వాళ్ళందరూ బాబా తమను ఏదో ఒక కష్టంలో వుండగా ఆదుకున్నారనో లేదా ఎవరో ఆయన గొప్ప మహిమాన్వితుడని చెప్పారనో, ఆయనకు మొక్కుకుంటే తమ కోరికలు నెరవేరుతాయనో శిరిడీకి వస్తారు. బాబా ఫోటో ఇంటికి తెచ్చి పెట్టుకుని పూజించుకోవడం, బాబా మందిరానికి వెళ్ళడం, గురువారం నాడు ఉపవాసం వుండటం చేస్తారు. అయితే యిలా శిరిడీకి వచ్చేవాళ్లలో కానీ, బాబాను పూజించేవారిలో కానీ, నూటికి పది మందికి కూడా బాబా గురించిగానీ, బాబా చరిత్రగానీ సరిగా తెలియదు. ఎవరయ్యా సాయిబాబా అంటే - ఆయనో గొప్ప మహాత్ముడు, సిద్ధపురుషుడని సమాధానమిస్తారు. కొందరైతే యింకాస్త ముందుకెళ్ళి ఆయనకు మంత్ర తంత్రాలు, జ్యోతిష్యాలులాంటి మహిమలు కూడా ఆపాదించవచ్చు. అసలు బాబా జీవితాన్ని చదివితే బాబా ఏమిటనే విషయం మొట్టమొదట ఎరుకలోకి వస్తుంది. ప్రపంచ ఆధ్యాత్మిక చరిత్రలో ఎందరో మహాత్ములు అవతరించారు. వాళ్ళందరిలోనూ బాబాకు ఒక ప్రత్యేకత వుంది.

ఆ మహాత్ముల్లో, తాము అవతరించేనాటికి ధర్మం పేరుతో బూజుపట్టిన, కుళ్ళిపోయిన ఆచారాలు ఏవయితే చలామణీ అవుతున్నాయో వాటిని ఖండించి, సంస్కరించి, సరి అయిన ఆధ్యాత్మికతకు ఉపయోగపడే విధంగా, ఆనాటి సామాజిక పరిస్థితులకనుగుణంగా మార్చి చూపించిన వాళ్ళున్నారు. ఆధ్యాత్మికంగా ముందుకు పోవడమెట్లానో చూపించిన వాళ్ళున్నారు. అలా కాక స్వయంగా ఆచరించి చూపిన వారున్నారు. బోధ మాత్రమే చేసిన వారూ ఉన్నారు. సర్వజీవులలోనూ అంతటా నిండి వున్నది - ఆ పరమాత్మేనని, `సర్వం ఖల్విదం బ్రహ్మం' అన్నారు. వీటన్నింటినీ మనం చిన్నప్పుడ్నుంచీ వింటూనేవున్నాం. కానీ ఆ బ్రహ్మమేమిటో మనకవగతంకాదు. సర్వము తానే ఎట్లా అయిందో తెలియదు. అందరిలో వుండేది ఒకే చైతన్యమయినా, ఆ ఒక్కటే రకరకాలుగా కనబడుతూ, ఇంతమందిలా మాట్లాడుతూ, వ్యవహరిస్తూ ఉండటం ఎట్లా సాధ్యమో మనకు అవగతం కాదు. అంతటా వున్నది ఒకే పరమాత్మ కాబట్టి కొందరు `మానవసేవే మాధవసేవ' అన్నారు. అయితే ఈ బోధంతా గ్రంధాలకు, కథా ప్రవచనాలకు, నినాదాలకు మాత్రమే పరిమితమవుతోంది. అయితే బాబాలోని ప్రత్యేకత ఏమిటంటే ఆయన ప్రత్యేకంగా చేసిన బోధంటూ ఏమీ లేదు. బాబా ఏనాడు ప్రవచనం కానీ, ఉపన్యాసం కానీ చేయలేదు. అయినా అన్ని ఆధ్యాత్మిక గ్రంథాలలో ఏ పరమధర్మం, చరమసత్యం చెప్పబడి వుందో ఆ తత్వానికి బాబా జీవితంలోని ప్రతిక్షణము ఆచరణ పూర్వకమైన వ్యాఖ్యానమే! అనుక్షణం దానిని అనుభవ రూపంలో చూపించారాయన. అంతటి మహిమాన్వితుడైన బాబా చెప్పినదేమిటి? "నేను చమత్కారాలు చేయను" అని. మరి ఆయన చేసినదంతా చమత్కారంకాక మరేమిటి? ఎక్కడో ఎవరికో బాధ కలిగితే ఇక్కడ చెపుతున్నారు. ఎక్కడో ఒక జీవికి రొట్టెపెడితే ఇక్కడ అది తనకు చెందినట్లు, తన ఆకలి తీరినట్లు చెపుతున్నారు. ఆయన ఒక మాటంటే అది జరిగి తీరుతుంది. ఆశీర్వదిస్తే దానికి తగినట్లు పరిస్థితులు అనుకూలంగా మారి అతని అవసరాలు తీరేవి. బాధలు తొలగేవి. చమత్కారాలు చేయనన్న బాబా మరి చేసిందేమిటి? జీవులన్నింటిలోనూ ఉన్నది ఒకే చైతన్యం అన్న సత్యాన్ని తిరిగి తిరిగి గుర్తు చేసారాయన. బాబా జీవిత చరిత్రను చదివినట్లయితే అందరిలోనూ ఉన్నది ఒకే చైతన్యం, `అది తానే' అన్న తత్త్వాన్ని గుర్తు చేయని లీల ఏదీ కనిపించదు. సాయిచరిత్రను శ్రద్ధగా మననం చేయడం వలన వచ్చే ఫలితం ఏమిటంటే ఏ పరమ సత్యానికైతే ఆయన జీవితం మొత్తం సజీవ వ్యాఖ్యానమో, ఆ సత్యం సునాయాసంగా మన మనోఫలకం మీద మన ఎరుక లేకనే ముద్రితమవుతుంది.



బాబా అంటే ఎవరనే దానికి గుర్తింపుగా మనకు ఈ ఫోటో ఉంటే వుండవచ్చుగాక - ఈ రూపం వుంటే వుండవచ్చుగాక - ఆయన కూడా "నాకు నా ఫోటోకు తేడా లేద"నే అన్నారు. కాని ఒక్క ఫోటోలో మాత్రమే కాదు ప్రతి జీవిలోనూ ఉన్నది ఆ పరమాత్మ తత్త్వమే అని, బాబా తత్వమే అని మన మనసులో గుర్తింపు వచ్చిన రోజున ఒకరి మీద కోపం, ఒకరి మీద ద్వేషం, మరొకరి మీద వ్యామోహం వుంటాయా? అలా కాక ఆ గుర్తింపు లేనపుడు - సాటి మనిషిని ద్వేషించవద్దు, పొరుగు వానిని నీవలెనే చూసుకో, అందరిలోనూ పరమాత్మను చూడు - అంటే ఎలా చూడగలం? కాబట్టి బాబా ఏదైతే తన లీలల ద్వారా బోధించారో, బాబా తత్వం ఏమిటో ముందు చూద్దాం!

బాబా అసలు ఎవరంటే ఒక్క సర్వజీవులే కాదాయన, ఈ పరిమితత్వం కాదాయన. ఈ పరిమితత్వానికి ఆధారమేదైతే వున్నదో - ఆ చైతన్యమే ఆయన. ఈ భావాన్ని తిరిగి తిరిగి మననం చేసుకోవడమే `పూజ'. మనం నామమెందుకు చెప్పుకుంటాం? వాటి భావం మనకు తెలుసా? "సర్వజీవాత్మకాయ నమః సర్వప్రాణ స్వరూపాయనమః" అని ఉచ్చరిస్తున్నామంటే, దాని భావం తిరిగి తిరిగి గుర్తుచేసుకుంటూ పోవాలి. అలా కాకుండా చేసే పూజ వ్యర్థం. ఆ నామాల్లోని భావాలకు ఆధారం పారాయణ వల్ల కలుగుతుంది. బాబా పూజలో ఉన్న సౌలభ్యమది. మన నిత్య జీవితంలో ఏ సత్యాన్ని అయితే మనం నిరంతరం మనసులో ఉంచుకుని వ్యవహరిస్తామో - దానినే ఒక చోటకూర్చుని ఆచరణలోనికి తీసుకుని వచ్చే ప్రక్రియనే `పూజ' అనవచ్చు. ఆ దిశగా ఎంత చక్కగా పూజ చేయగలిగితే - అంతగా బాబా అనుగ్రహం మనకు అనుభవములోకి వస్తుంది.

ఎలాగంటే - అందరిలో ఉన్న ఆ చైతన్యమే మనలోనూ ఉన్నదన్న గుర్తింపు మనలో స్థిరపడే కొలది మనకు, మిగతా జీవులకు అంతర్గతంగా ఒక `సామ్యత' ఏర్పడుతుంది. మనలోని చైతన్యం చేసే సంకల్పాలకు అనుగుణంగా అందరిలోనూ ఉన్న చైతన్యం అనుకూలంగా ప్రతిస్పందించడం మొదలవుతుంది. ఒక వ్యక్తికి మన మీద కోపం వుంటే వుండుగాక - అతడి అంతరంతరాళాల్లో మనకు కీడు చెయ్యకూడదనిపిస్తుంది. మనకు ఏదైనా అవసరం కలిగినప్పుడు అందరి రూపాలలో నుంచి దానికి సహకారం లభిస్తుంది. అందుకే సాయిలీలలు ఎక్కడా ఆకాశం నుంచి వూడిపడే అద్భుతాలుగా జరగవు. మన చుట్టూవున్న వ్యక్తుల ద్వారానే ఆయన యొక్క దయ, కరుణ, రక్షణ, అత్యంత సహజంగా అందుతుంది. `బాబా! డబ్బు అవసరం చాలా వుంది, చాలా కష్టాలలో వున్నాను!' అని బాబాకు చెప్పుకొన్నాము. బాబాకు నైవేద్యం పెట్టి నిద్రపోయి లేచేలోపున - బాబా దిండు క్రింద లక్ష రూపాయలేమీ వుంచరు. ఆ సమయానికి ఎవరో వచ్చి `ఈ రకంగా చేస్తే మీ సమస్య పరిష్కారం అవుతుంది' అని చెపుతారు. మనం ఆ విధంగా చేస్తే అన్నీ కలిసొచ్చి, పరిస్థితులు అనుకూలంగా మారి, అవసరం తీరుతుంది. బాబా అలా చేస్తారు తప్పితే ఇంద్రజాల, మహేంద్రజాల టక్కుటమార విద్యలేవీ ప్రదర్శించరు. ఇదే బాబా లీలలలోని ప్రత్యేకత. బాబా రక్షణ అనుగ్రహం ఆకాశం నుండి వూడిపడడమంటూ ఏమీ వుండదు. ఏం జరిగినా - అది తోటి వ్యక్తి నుండి, సాటి జీవుల నుండి, మన చుట్టూ వున్న పరిస్థితుల నుండి జరుగుతుంది. ఆయన లీల ఎందుకలా వుంటుందంటే, అన్నింటిలోనూ అందరిలోనూ వుండేది, మాట్లాడేది బాబా అనే విషయం మనకు గుర్తింపులోకి రావడానికి, ప్రాపంచికమైన వ్యవహారాలే కాదు ఆధ్యాత్మికమైన సమస్యలైనా అంతే. అందుకే ఆయన "నాకు వారసులెవరూ లేరు, నన్నాశ్రయించినవారికి నా సమాధి నుండే సమాధానమిస్తాను" అని చెప్పారు. మనకి ఆధ్యాత్మిక సమస్య వచ్చింది. ధ్యానంలోనో ఒక సందేహం వచ్చింది. `బాబా! దీనికి పరిష్కారం ఏమిటి? అని - మనసున్నస్ఫూర్తిగా, ఆర్తితో ప్రార్థిస్తే - ఎవరో దారిన పోయే దానయ్య దానికి సమాధానం చెప్పిపోతారు. ఆ చెప్పేవాళ్ళకే మనకు జవాబిస్తున్నట్లు, మనకు మేలు చేస్తున్నట్లు తెలియదు. కానీ మన సమస్య మాత్రం పరిష్కారం అవుతుంది. నా కెన్నోసార్లు ఏవో కొన్ని అనుమానాలు వచ్చేవి. ఈ అనుమానం ఎట్లా తీరాలా అని ఆలోచిస్తుంటే - ఎక్కడో దారిన పోతుంటే ఏదో పొట్లం విప్పిపారేసిన కాగితం కనిపించేది. ఊరికే తీసుకుని యథాలాపంగా చూడగానే - ఒక శ్లోకం ఉంటుందక్కడ. సరిగ్గా అదే నా సందేహానికి సరియైన సమాధానమయ్యేది. అదీ బాబా తీరు. ఇంకేదైనా ఆలోచిస్తుంటే - ఎవరో వచ్చి, ఏదో చెప్పి పోతారు, `అట్లా కాదు ఇట్లా' అని. అది మన సమస్యకు `ఫ్లాష్' లాగా జవాబవుతుంది. చెప్పిన వ్యక్తికే తెలియదు అది నా సమస్యకు పరిష్కారం అని. అది బాబా తీరు. బాబా దేహంతో ఉన్ననాడు కూడా ఇలానే జరిగేది. ఎవరైనా వచ్చి వేదాలలోనో, ఉపనిషత్తులలోనో ఒక ప్రశ్న వేసారనుకోండి. బాబా స్వయంగా సమాధానం చెప్పేవారు కాదు. ఏ హరికథ జరిగే చోటుకో, ప్రవచనం జరిగే చోటుకో వెళ్లి వినమని చెప్పేవారు. అక్కడకు వెళ్ళి కూర్చోగానే - బాబాను అడిగిన ప్రశ్నకు సరిగ్గా సమాధానం వచ్చేది! ఆ ప్రవచనం చేసేవాడికి - బాబా ఫలానా మనిషిని ఫలానా ప్రశ్నతో పంపిస్తాడు అనే విషయమేమైనా తెలుసా? దానికి సమాధానం తెలుసా? ఇంకొక తమాషా ఏమిటంటే బయలుదేరినవాడు నేరుగా అక్కడకు వెళ్ళవచ్చు, మధ్యలో టీ తాగవచ్చు, మరేదైనా పని చూసుకుని వెళ్లవచ్చు. ఎట్లయినా వెళ్ళనీ ఎప్పుడయినా వెళ్లనీ వీడు వెళ్ళేటప్పటికి అప్పుడే వీడి ప్రశ్నకు జవాబు మొదలవుతుంది. ఆ టైమ్ కేలిక్యులేషన్ చూడండి!

ఇక్కడ నేను ఈ మాట మాట్లేడేది, మీరు అక్కడ కూర్చునేది, ఈ చెయ్యి యిట్లా ఎత్తేది కూడా - ప్రతీదీ ఆయన సంకల్పానుసారమే జరుగుతుంది అని చెప్పడానికి ఎన్నో నిదర్శనాలున్నాయి. బాబానే చెప్పారుకదా - " నా ఆజ్ఞలేనిదే ఆకయినా కదలదు" అని. గాలి వీస్తే చెట్టు ఆకులు కదులుతాయి. మనం జడము అనుకునే చెట్టు యొక్క ఆకు కదలటానికి కూడా బాబా ఆజ్ఞ అవసరమయినపుడు అది కూడా ఆయన సంకల్పాలు దాని ఫలితాలే అయినపుడు ఇవన్నీ మన చేతుల్లో వున్నాయని ఎలా భావిస్తాం? ఆ గుర్తింపు మనలో కలిగితే - `మనమేదో చేస్తున్నాం, మనమేదో చేయాలి, ఏదో సాధించాలి, మనమేదో చేసాం కాబట్టి మనం సాధిస్తున్నాం అనే అహంకారం మనిషిలో పోతుంది. `చేసేది ఆయన మనమేమి చేయలేము' అనే గుర్తింపు ఎప్పుడు కలుగుతుందో దానినే `సంపూర్ణ శరణాగతి' అంటాము. అయితే - ఇది అంతా బాబా సంకల్పం, నేను చేసేది ఏముంది? బాబానే అలా చేయించారు - అని వాచా పది మందితో చెప్పుకునే మెట్ట వేదాంతం కాకూడదు. మన ఆశలకు, ఆశయాలకు, ప్రయత్నాలకు, సాధనకు ఆ స్ఫురణ ఒక నేపథ్యంగా మాత్రమే ఉండాలి. అంతా సాయి సంకల్పమే అన్న సత్యం మనకు అనుభవంలోకి రానంతవరకూ దానిని వ్యవహారాలలో `వాడుకోకూడదు' కాబట్టి ఇప్పుడు మనం చెప్పుకున్నదాన్ని పునరావృత్తం చేసుకుంటే ఏ క్రమంలో వచ్చాము.

1. పూజ చేసే ముందు బాబా ఎవరో తెలియాలి. ఒక వ్యక్తినిపోయి కలిసాము. ఒక వ్యక్తితో మాట్లాడుతున్నాము. ఆ వ్యక్తి మనకు పరిచయం కావాలిగా. బాబాను మనకు పరిచయం చేసేదే పారాయణ. బాబా చరిత్ర చదివాము, బాబాను గురించిన పుస్తకాలు చదివాము. ఆయన పరిచయమయ్యారు. ఆయన గురించి తెలిసింది.

2. ఇక బాబా యొక్క తత్వం అవగాహన కలగడం మొదలవుతుంది.

3. అలా అవగాహన కలిగిన తరువాత ఆ తత్వాన్ని తిరిగి తిరిగి మనం సాధ్యమైనంత వరకు గుర్తుపెట్టుకోవడానికి ప్రయత్నం చేయాలి - అదే `పూజ'. ఆయన తత్వం ఏమిటో తెలిసింది. తెలిసిన తరువాత, ఆ తత్వాన్ని గురించి మళ్ళా తిరిగి తిరిగి మననం చేస్తూ పోతే ఏమవుతుంది?

4. ఆ తత్వంతో మనసు ట్యూన్ అవుతుంది. ట్యూన్ అవడం మొదలుకాగానే

5. బాబా తత్వం మనకు అనుకూలంగా పని చేయడం మొదలవుతుంది. అదే బాబా లీల అనుభవం కావడమంటే. లీలలు అనుభవమయినకొద్దీ మనకే తెలుస్తుంది.

6. మనం చేసేదేంలేదు, చేసేదంతా ఆయనే. ఆయన ఆజ్ఞ లేనిదే ఆకైనా కదలదు అనే గుర్తింపు మనలో కలుగుతుంది. ఆ గుర్తింపు మనలోకలగడమే శరణాగతి. అది కలగడమే సాయితత్వం యొక్క ప్రధానలక్ష్యం.

ఇదంతా నేనెందుకు చెపుతున్నానంటే `సంపూర్ణ శరణాగతి, సంపూర్ణ శరణాగతి' అంటుంటాము. బాబా తత్వమే శరణాగతి తత్వం - "సద్గురువుకు పగ్గాలప్పగించిన తర్వాత చింతకు తావే లేదు" అన్నారు. "నువ్వు నిశ్చలంగా కూర్చో మిగిలినదంతా నేను చేసి నిన్ను చివరకంటా గమ్యం చేరుస్తాను" అన్నారు. మననేమీ చేయమని చెప్పలేదా అంటే నిష్ఠ సబూరి కలిగి వుండమన్నారు. సబూరి అంటే ఓర్పు పది రోజుల నుండి పూజ చేస్తున్నా నాకేమీ లీల జరగలేదు, మహిమ జరగలేదు, బాబా నాకింకా పలకలేదు - అనే అసహనం వుండకూడదు. దేనికోసమైనా బాబా నుండి ఎదురుచూడడమంటే ఏమిటి? మనం చేసిన పూజకో పారాయణకో, ఫలితాన్ని ఆశించడమేగా? అంటే మనలో ఉండేదేమిటి? మనం చేసిన దానికి మనకు ఫలితంరావాలి అనే అహంకారం. నువ్వు పూజ చేసినదానికి ఫలితంగా బాబా లీల జరిగితే - బాబా దయ అనుగ్రహం ఏముందక్కడ? కాబట్టి మనం పూజ చేయడం, పూజ చేయకపోవడం మీద బాబా లీల ఆధారపడిలేదు - అనే విషయం కూడా గుర్తింపు రావాలి. మనం చేసే పూజ బాబా పట్ల మన ప్రేమకు వ్యక్తీకరణ. ఆయన తత్వాన్ని ప్రత్యక్ష అనుభవంలోకి తెచ్చుకున్న ప్రయత్నం మాత్రమే. ఎవరైతే నాకు బాబా లీల రాలేదు, అనుభవం రాలేదు - అనుకుంటారో వాళ్ళకు అనుభవాలు రావు. మనం వూహించడం ఎదురుచూడడం ఆగిన రోజున అనూహ్యంగా మనకనుభవమవుతుందా అనుగ్రహం! ఎందుకంటే అది ప్రాపంచిక వ్యవహారం కానీయండి - ఆధ్యాత్మిక వ్యవహారం కానీయండి - బాబా ఏ లీల చేసినా, లీల కోసం లీల చేయలేదు. మనకు స్పష్టంగా ఒక విషయం నేర్పిస్తారు. ఏమిటది? మనం చేసేది - చేయగలిగింది ఏమీ లేదు. ఆయన సంకల్పం ఎలా వుంటే అలా జరుగుతుంది - అనే గుర్తింపు మనలో కలగడానికి ప్రయత్నం చేస్తున్నారాయన. ఆ గుర్తింపు కలగడమే - `శరణాగతి'. ఆ శరణాగతి వస్తేనే మనిషిలో అహంకారం లేకుండా పోతుంది. ఆ తరువాతనే బాబా యొక్క సంపూర్ణతత్వం మనకు అవగాహన కొస్తుంది - ఇదే ప్రధానంగా `బాబా తత్వం'.

ADVT



Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore